# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY CELEBRATIONS


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 19 ఏప్రిల్, 2025 | సంపుటి : 04 / సంచిక : 77/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రెండో రోజు టోక్యోలో బిజీబిజీ..

## రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

- డిప్యూటీ స్పీకర్ రఘురామ
- రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది
- విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానం
- దేశానికి, ప్రజలకు రతన్‌టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి
- భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశాం..
- అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమే..
- ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారు..
- ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని అభినందించారు





2

## లిక్కర్ స్కాంపై... సమగ్ర విచారణ

- మడకశిరలో 50 ఎకరాల్లో డిఫెన్స్ పరిశ్రమ రాబోతోంది
- ఒకే రోజు 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించాం
- మరో 3 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు మంత్రులు భూమి పూజ
- పీ4 లాంటి అద్భుతమైన కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నాం
- అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు నడుపుతున్నాం
- మంత్రి అనగాని సత్యప్రసాద్






### పవిత్రమైన రోజు గుడ్ ఫ్రైడే..

**మంత్రి లోకేష్**

మానవాళిని పాపాల నుంచి విముక్తం చేయడానికి శిలువ ఎక్కారు ప్రభువైన యేసుక్రీస్తు. తన రక్తాన్ని చిందించి మనుషుల పాపాలనూ, దోషాలనూ ప్రక్షాళన చేశారని.. శాంతి, క్షమల సందేశాన్ని తన త్యాగంతో యేసుక్రీస్తు చాటిచెప్పిన పవిత్రమైన రోజే గుడ్ ఫ్రైడే అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు.

### ప్రజలకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు..

**హెూం మంత్రి**

ఏపీ హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేశారు. సమస్త మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయులపట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం.. ఈ ప్రపంచానికి జీసస్ ఇచ్చిన పవిత్ర సందేశాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరుకుంటూ హెూమంత్రి మరోసారి ప్రజలందరికీ గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.




# పాస్టర్లకు సీఎం చంద్రబాబు గుడ్ న్యూస్..!!

**క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు**

- పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనంకు గ్రీన్‌సిగ్నల్
- 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు
- ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది
- ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35 వేల చొప్పున లబ్ధి చేకూరనుంది
- టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు
- అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది

**అమరావతి:** క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను భక్తి శ్రద్దలతో జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాస్టర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలోని 8,427 మంది పాస్టర్లకు నెలకు రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం విడుదల చేసేందుకు సీఎం చంద్రబాబు అధికారులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 2024, మే నుంచి నవంబర్ వరకు ఈ గౌరవ వేతనం విడుదల చేయనున్నారు. ఈ ఏడు నెలల కాలానికిగాను రూ. 30 కోట్లు కూటమి ప్రభుత్వం విడుదల చేసింది. ఈ ఏడు నెలలకు ఒకొక్క పాస్టర్‌కు రూ. 35 వేల చొప్పున లబ్ధి చేకూరనుంది. కాగా 2023 జనవరిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరిట పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్లతో ఆయన ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధికారంలోకి వస్తే.. గౌరవ వేతనం అందిస్తామని పాస్టర్లకు ఆయన హామీ ఇచ్చారు. ఆ క్రమంలో అధికారంలోకి వచ్చాక ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం హామీని అమలు చేసింది. 2024 మే, జూన్ మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కూటమిగా ఏర్పడి బరిలో ..2వ పేజీలో




క్రైస్తవ సోదరులు గుడ్ ఫ్రైడేను జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా పాస్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. వారికి ప్రతి నెల రూ. 5 వేలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో 8 వేల మందికిపైగా పాస్టర్లకు లబ్ధి చేకూరనుంది.

# గొప్ప మనసు చాటుకున్న... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**పవన్‌ను చూడటానికి ఆ గ్రామంలోని పాంగి మిత్తు అనే వృద్ధురాలు వచ్చింది**

**ఆమెకు కనీసం చెప్పులు లేకుండా తనను చూడటం కోసం రావడాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు**

- వెంటనే పక్కనున్న ఉపాధి హామీ సిబ్బంది గురించి ఈ విషయంపై ఆరా తీశారు
- వెంటనే అక్కడున్న ఉపాధి హామీ సిబ్బందితో ఈ విషయం గురించి పవన్ కల్యాణ్ మాట్లాడారు
- గిరిజనులకు వెంటనే చెప్పులను తీసుకురావాలని సూచించారు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమపట్ల స్పందించిన తీరుపై గిరిజనులు హర్షం వ్యక్తం

సహాయ కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మరోసారి ఉదారతను చాటుకున్నారు. అల్లూరి జిల్లా ప్రజలకు అండగా నిలిచారు. కొద్ది రోజుల క్రితం పవన్ కల్యాణ్ అల్లూరి జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి గిరిజనులకు చెప్పులు లేని విషయాన్ని గుర్తించారు. ఈ మేరకు వారికి చెప్పులు పంపించి తన గొప్ప మనస్సును పవన్ కల్యాణ్ చాటుకున్నారు.




**అల్లూరి జిల్లా:** అల్లూరి జిల్లాలో ఎక్కువగా గిరిజనులు ఉండే గ్రామం పెదపాడు. ఈ గ్రామంలో ఎంతో మంది గిరిజనులు నివసిస్తున్నారు. వారికి కనీసం పాదరక్షలు కూడా లేకుండా నడుస్తున్నారు. ఈ క్రమంలో ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించారు. పవన్‌ను చూడటానికి ఆ గ్రామంలోని పాంగి మిత్తు అనే వృద్ధురాలు వచ్చింది. ఆమెకు కనీసం చెప్పులు లేకుండా తనను చూడటం కోసం రావడాన్ని చూసి పవన్ కల్యాణ్ చలించిపోయారు. వెంటనే పక్కనున్న ఉపాధి హామీ సిబ్బంది గురించి ఈ విషయంపై ఆరా తీశారు. ఈ నెల 7వ తేదీన అల్లూరి జిల్లాలో పవన్ కల్యాణ్ పర్యటించారు. ఈ సందర్భంగా "అడవి తల్లిబాట" ..2వ పేజీలో

# జగన్‌కు భారీ... ఎదురు దెబ్బ

**వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి వరుస షాక్‌లు ఇస్తోంది ఈడీ..**

- జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది
- 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు
- జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయంలో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారు
- దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి
- ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది..అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు
- ఈ కేసులకు సంబంధించి గతంలో చర్లపల్లి జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించింది
- ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది
- దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది..
- భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది




**న్యూఢిల్లీ :** మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ఈడీ బిగ్ షాక్ ఇచ్చింది. జగన్‌కు సంబంధించిన దాదాపు రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసింది. 14 ఏళ్లుగా కొనసాగుతున్న మనీ లాండరింగ్ కేసులో రూ.800 కోట్ల విలువైన భూములు, ..2వ పేజీలో

సూర్య



# జగన్‌కు భారీ ఎదురు దెబ్బ

**(మొదటిపేజి తరువాయి)** షేర్లను ఈడీ జప్తు చేసింది. 2009 - 2010 కాలంలో నమోదైన అవినీతి ఆరోపణలకు సంబంధించిన కేసులో ఈడీ చర్యలు తీసుకుంది. జగన్ మోహన్ రెడ్డి ఎంపీగా ఉన్న సమయం లో, ఆయన కంపెనీలకు లాభాలు కలిగించారని దానికి బదులుగా వ్యాపార సంస్థల నుంచి లాభాలు పొందారని ఆరోపణలు ఉన్నాయి.




హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాల్లో ఉన్న భూములు, కొన్ని కంపెనీలలో ఉన్న వాటాలు (షేర్లు) ఈడీ అటాచ్ చేసినట్లు సమాచారం. ఈ ఆస్తులు జగన్ రెడ్డి వ్యక్తిగతం కంటే ఎక్కువగా ఆయన కుటుంబం, సంబంధిత కంపెనీలు, సహచరుల పేరిట ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఈ కేసులో సీబీఐ కూడా విచారణ కొనసాగిస్తోంది. అనేక అవినీతి కేసులో జగన్ ఏ1గా ఉన్నారు. ఆయనపై దాదాపు 14 కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసులకు సంబంధించి గతంలో చర్లపల్లి జైలులో దాదాపు 16 నెలల పాటు శిక్ష అనుభవించింది. ఇప్పుడు తాజాగా ఆ కేసులకు సంబంధించి ఈడీ దూకుడు పెంచింది. జగన్‌కు సంబంధించి ప్రస్తుతం రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. 2009- 2010- 2011 మూడు సంవత్సరాల్లో నమోదైన సీబీఐ కేసులను ఆధారంగా చేసుకుని దాదాపు 12 సంవత్సరాలుగా ఈడీ కూడా దర్యాప్తు కొనసాగిస్తోంది. జగన్ కంపెనీలు, బినామీలు మనీలాండరింగ్‌కు పాల్పడ్డారనే అభియోగాలను సీబీఐ గతంలో మోపింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను ఆధారంగా చేసుకుని ఈడీ అధికారులు ఈసీఐఆర్ నమోదు చేసి విచారణ కొనసాగించారు. 14 ఏళ్ల తర్వాత రూ.800 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ జప్తు చేసింది. పునీత్ దాల్మియా కంపెనీకి చెందిన రూ.793 కోట్లు జప్తు చేసినట్లు ఈడీ అధికారులు అధికారికంగా ప్రకటించారు. గతంలో కడప జిల్లాలో అక్రమంగా సున్నపురాయి గనులను పునీత్ దాల్మియా కంపెనీకి కట్టబెట్టడం, వారికి లాభాలు చేకూరడంతో ఆ కంపెనీ నుంచి డబ్బులు తీసుకున్నారనే విషయాన్ని సీబీఐతో పాటు ఈడీ కూడా విచారణలో వెల్లడించింది. భారతీ సిమెంట్స్ క్విడ్ ప్రోకోకు పాల్పడిందంటూ గతంలో సీబీఐ తన చార్జ్‌షీట్‌లో స్పష్టం చేసింది. ఈడీ అధికారులు కూడా అదే అంశాన్ని స్పష్టం చేశారు. బినామీల పేరుపై ఉన్న ఆస్తులు, క్విడ్ ప్రోకు పాల్పడ్డాక లబ్ధి పొందిన కంపెనీలకు చెందిన ఆస్తులను కూడా ఈడీ జప్తు చేసింది. కడప జిల్లాలో ఉన్న సున్నపురాయి గనులను దాల్మియా సిమెంట్స్‌కు కట్టబెట్టడం, వారికి లబ్ధి చేకూర్చే విధంగా అప్పటి ఎంపీ జగన్ వ్యవహరించారని ప్రస్తుతం ఈడీ అధికారులు విచారణలో వెల్లడించారు. 2011లో కేసు నమోదు చేసిన సీబీఐ 2013లో చార్జ్‌షీట్ ఫైల్ చేసింది. ఛార్జ్‌షీట్‌లో ఎన్నో ముఖ్యవిషయాలను ప్రస్తావించింది సీబీఐ. భారతీ సిమెంట్స్‌లో దాల్మియా సిమెంట్స్ పెట్టుబడి పెట్టుందని సీబీఐ విచారణలో వెల్లడించింది.

## పాస్టర్లకు సీఎం చంద్రబాబు
# గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** నిలిచాయి. దీంతో ఆంధ్రప్రదేశ్ ఓటరు ఈ కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఈ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేసుకొంటు వస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పలు హామీలను అమలు చేసింది. మరికొన్ని హామీలు అమలు చేయాల్సి ఉంది. మరోవైపు.. గత జగన్ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పలు పథకాల రూపంలో ప్రజలకు లబ్ధి చేకూర్చింది. దీంతో ఖజానా పూర్తిగా ఖాళీ అయింది. దీంతో ఎన్నికల వేళ ఇచ్చిన హామీలు.. అమల్లో కొంత ఆలస్యం అవుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పటికే పలు పథకాలను సీఎం చంద్రబాబు ప్రారంభించి అమలు చేస్తూ వస్తున్న విషయం విధితమే.

# రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలి

**: డిప్యూటీ స్పీకర్ రఘురామ**

**రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది**

**విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానం**

**దేశానికి, ప్రజలకు రతన్‌టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచుకోవాలి**

**భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాశాం..**

**అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమే..**

**ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారు..**

**ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని అభినందించారు**

**గుంటూరు:** దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటాకు భారతరత్న ఇవ్వాలని శాసనసభ ఉపసభాపతి రఘురామకృష్ణరాజు ఆకాంక్షించారు. గుంటూరులోని లాంలో ఓ స్థిరాస్థి సంస్థ నూతన వెంచర్‌లో రతన్ టాటా విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రతన్ టాటా కేవలం పారిశ్రామికవేత్త మాత్రమే కాదని.. గొప్ప మానవతావాది అన్నారు. విద్య, వైద్య రంగాల్లో ఆయన చేసిన సేవలు నిరుపమానమని తెలిపారు. దేశానికి, ప్రజలకు రతన్ టాటా చేసిన సేవలను ఎల్లవేళలా గుర్తుంచు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆయనకు భారతరత్న ఇవ్వాలని నాలుగేళ్ల క్రితమే ప్రధానికి లేఖ రాసినట్లు రఘురామ గుర్తుచేశారు. అవార్డు ఇచ్చినా, లేకున్నా ఆయన భారతీయుల హృదయాల్లో రత్నమేనని కొనియాడారు. ఎక్కడైనా వెంచర్లలో దేవుళ్ల విగ్రహాలు పెడతారని... ఇక్కడ మాత్రం రతన్ టాటా విగ్రహం పెట్టిన యాజమాన్యాన్ని రఘురామ అభినందించారు



## గొప్ప మనసు చాటుకున్న
# పవన్ కల్యాణ్

**(మొదటిపేజి తరువాయి)** అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెదపాడు ప్రాంతానికి చెందిన పాంగి మిత్తు అనే వృద్ధురాలు పవన్‌ను చూడటానికి వచ్చింది. అయితే ఆమె చెప్పులు లేకుండా ఉండటాన్ని చూసిన పవన్ కల్యాణ్ చలించిపోయారు. వెంటనే అక్కడున్న ఉపాధి హామీ సిబ్బందితో ఈ విషయం గురించి పవన్ కల్యాణ్ మాట్లాడారు. గిరిజనులకు వెంటనే చెప్పులను తీసుకురావాలని సూచించారు. ఇందుకోసం వారితో మాట్లాడాలని పవన్ కల్యాణ్ చెప్పారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బందిని పవన్ కల్యాణ్ ఆ ఊరికి పంపించారు. గిరిజనులకు కావాల్సిన చెప్పుల సైజులు, ఎంతమందికి చెప్పులు లేవనే వివరాలను కార్యాలయ సిబ్బంది సేకరించింది. అనంతరం 345 మంది గిరిజనులకు ఇంటింటికీ వెళ్లి పాదరక్షలను పవన్ కల్యాణ్ కార్యాలయ సిబ్బంది, స్థానిక సర్పంచ్ వెంకటరావు అందజేశారు. ఇవిధంగా పవన్ కల్యాణ్ గొప్ప మనస్సు చాటుకున్నారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమపట్ల స్పందించిన తీరుపై గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు.

# లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ

**: మంత్రి అనగాని సత్యప్రసాద్**



మడకశిరలో 50 ఎకరాల్లో డిఫెన్స్ పరిశ్రమ రాబోతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఒకే రోజు 4 కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లు ప్రారంభించి మరో 3 సబ్ స్టేషన్ల ఏర్పాటుకు మంత్రులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములపై, మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం... లిక్కర్ స్కాంపై సమగ్ర విచారణ జరుపుతున్నామని చెప్పారు. పీ4 లాంటి అద్భుతమైన కార్యక్రమంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. అభివృద్ధి దిశగా జిల్లాను ముందుకు నడుపుతున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు

**నిమ్మల రామానాయుడు**

**పాలకొల్లు:** మరోసారి అధికారం కోసం జగన్ విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. పాస్టర్ ప్రవీణ్ రోడ్డు ప్రమాద ఘటనపై దుష్ప్రచారం చేసి.. మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూశారని అన్నారు. వక్ఫ్ బిల్లుపై వైకాపా ద్వంద్వ వైఖరి దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందని చెప్పారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో శుక్రవారం మంత్రి నిమ్మల పర్యటించారు. పోడూరులో రూ.2.62 కోట్లతో పంటకాల్వల వద్ద రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ " పార్లమెంట్ చరిత్రలో ఓటింగ్ అయ్యాక విప్ జారీ చేసిన ఘనత జగన్‌దే. నాస్తికుడిని తితిదే ఛైర్మన్‌గా నియమించడం జగన్ చేసిన తప్పు. ఆయనకు చెందిన రూ.800 కోట్ల విలువైన షేర్లను ఈడీ సీజ్ చేసింది. దేశంలోని విచారణ సంస్థలన్నీ ఆయన్ని వేలెత్తి చూపుతున్నాయి" అని పేర్కొన్నారు.

## వైసీపీపై సంచలన వ్యాఖ్యలు చేసిన...
# మంత్రి సత్యకుమార్ యాదవ్

**వైసీపీపై మంత్రి సత్య కుమార్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మదనపల్లి రికార్డ్స్ దగ్ధం కేసులో త్వరలో మరిన్ని వివరాలు బయటకు వస్తాయని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు.**

శ్రీ సత్యసాయి జిల్లా: టీటీడీ గోశాల లాంటి సున్నితమైన అంశాన్ని వైసీపీ నేతలు రాజకీయాల్లోకి లాగుతున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల దృష్టిని మరల్చి రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఇవాళ(శుక్రవారం) మడకశిరలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సత్య కుమార్ యాదవ్, సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడారు. మూడు నెలల్లో 44 ఆవులు చనిపోయాయనేది వాస్తవం...అవి కూడా అనారోగ్య , వయసు రీత్యా చనిపోయినవేనని అన్నారు. వేల ఆవులు ఉన్న చోట ఇలాంటివి సహజమని చెప్పారు. గోశాలలో ఏం



జరుగుతుందో చూపిస్తామంటే వైసీపీ నాయకులు ఇంటి దగ్గర పడుకొని డ్రామాలు ఆడుతున్నారని మంత్రి సత్య కుమార్ యాదవ్ విమర్శలు చేశారు. నెయ్యి విషయంలో కూడా త్వరలో వివరాలు రాబోతున్నాయని చెప్పారు. కల్తీ మద్యంలో ఎవరైతే భాగస్వాయం ఉన్నారో వారంతా బయటకు వస్తారని అన్నారు. 2500 గోవులకు జియో ట్యాగ్‌లు వేశామని స్పష్టం చేశారు. క్విడ్ ప్రోకోలో భాగంగా దాల్మియా సిమెంట్స్ నుంచి రూ.720 కోట్ల హవాలా మార్గంలో జగన్‌కి వచ్చాయని.. అందుకే ఈడీ ఆస్తులు అటాచ్ చేస్తుందని అన్నారు. మదనపల్లి రికార్డ్స్ దగ్ధం కేసులో త్వరలో మరిన్ని వివరాలు బయటకు వస్తాయని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణలో ఎమ్మెస్ రాజు పోరాటం మరువలేనిదని తెలిపారు. కోడికత్తి, గుండె పోటు విషయాల్లో వైసీపీ ఎలా డైవర్షన్ పాలిటిక్స్ చేశారో అందరికీ తెలుసునని మంత్రి సత్యకుమార్ విమర్శించారు.

# యువతిపై అత్యాచారయత్నం కేసు.. బిగ్ ట్విస్ట్.!

మార్చి 22 న హైదరాబాద్‌లో MMTS ట్రైన్‌లో ఓ యువతిపై అత్యాచారయత్నం జరిగింది. దాని నుంచి తప్పించుకునే క్రమంలో ఆ యువతి రైల్లో నుంచి దూకేసింది. ప్రాణాలతో పోరాడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందింది. ఈ ఘటనపై రాజకీయ నేతలు సైతం స్పందించారు. అసలు భద్రత ఏదని ప్రశ్నించారు. కేంద్రమంత్రులూ దిగివచ్చారు. పరామర్శించారు. నీకు మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. ఇంతకీ ఆ కేసు ఏమైంది. నిందితుడు దొరికాడా... ఎంఎంటీఎస్ రైలు.. ఫోను రిపేరు కోసం మెదక్ నుంచి సికింద్రాబాద్‌కు వచ్చి.. ఫోన్ రిపేరు చేయించుకొని ఎంఎంటీఎస్ రైల్లో తిరిగి వెళ్తోంది. ఈ క్రమంలో తనతోపాటు ఆబోగీలో ఉన్న మరో ఇద్దరు మహిళలు ఇతర స్టేషన్లలో దిగిపోగా.. ఒంటరిగా ఉన్న ఈ యువతి దగ్గరకు వచ్చిన ఓ యువకుడు తనపై అత్యాచారానికి ప్రయత్నిస్తే తప్పించుకునే క్రమంలో రైల్లోనుంచి దూకేసింది. ఈ క్రమంలో గాయాలపాలైన యువతిని స్థానికులు గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ఇది ఆ యువతి అల్లిన కథ. ఇదే నిజమనుకొని ఏకంగా 250 సీసీ కెమెరాలను జల్లెడ పట్టారు పోలీసులు.. 100 మంది అనుమానితులను విచారిం చారు.. ఎక్కడా ఎలాంటి ఆధారం దొరకలేదు. దాంతో అయోమయంలో మద్ద పోలీసు లకు ఎక్కడో అనుమానం వచ్చింది. ఆ యువతిని కాస్త గట్టిగా విచారించే సరికి .. ఇన్‌స్టా రీల్స్ చేస్తూ జారిపడ్డానని అసలు కథ చెప్పింది. దెబ్బకు షాకయ్యారు పోలీసులు. మరోసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# కిడ్నీల విషయంలో అశ్రద్ధగా ఉంటున్నారా..

**ముమ్ముందు గోస పడాల్సి వస్తుంది చూసుకోండి మరీ..!**

**మన శరీరంలో కిడ్నీలు చాలా ముఖ్యమైన అవయవాలు. ఇవి రక్తాన్ని శుద్ధి చేసి అందులో ఉన్న మలినాలను మూత్రం ద్వారా బయటకు పంపిస్తాయి. కానీ కొంతకాలంగా ఉన్న అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుగా తీసుకునే ఆహారపు అలవాట్లు కిడ్నీల పనితీరును ప్రభావితం చేస్తాయి. ఈ కారణాలు కిడ్నీ సంబంధిత సమస్యలకు దారితీయవచ్చు. ఇప్పుడు అలాంటి కారణాల గురించి తెలుసుకుందాం.**




ప్రతి రోజు ఎక్కువ మాంసం తినడం శరీరంలో ఆమ్లాల ఉత్పత్తిని పెంచుతుంది. దీని ప్రభావం కిడ్నీలపై పడుతుంది. రెడ్ మీట్ లేదా మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలు అధికంగా పనిచేయాల్సి వస్తుంది. దీని ఫలితంగా కిడ్నీల సామర్థ్యం సడలించి వాటి పని సామర్థ్యం క్రమంగా తగ్గిపోవచ్చు. రోజువారీ ఆహారంలో ఎక్కువగా ఉప్పు తీసుకోవడం వల్ల సోడియం స్థాయిలు పెరిగి, రక్తపోటు సమస్య తలెత్తుతుంది. ఇది కిడ్నీలపై ఒత్తిడిని కలిగిస్తుంది. ముఖ్యంగా ప్రాసెస్డ్ ఫుడ్‌లలో ఎక్కువ ఉప్పు ఉండటం వల్ల దీని ప్రభావం మరింత అధికంగా ఉంటుంది. చక్కెర ఎక్కువగా తినడం వల్ల బరువు పెరగడం, షుగర్ లెవల్స్ పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇవి కలిసివచ్చి కిడ్నీ పని సామర్థ్యాన్ని దెబ్బతీయగలవు. మధుమేహం ఉన్నవారికి కిడ్నీ సమస్యలు మరింత త్వరగా వచ్చే ప్రమాదం ఉంటుంది. తాత్కాలిక ఉపశమనం కోసం తరచూ పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్ వాడటం వల్ల అవి కిడ్నీకి నెమ్మదిగా హానికరం అవుతాయి. ఇలా అజాగ్రత్తగా వాడితే మూత్రపిండాల పనితీరును బాగా ప్రభావితం చేయవచ్చు. ధూమపానం చేయడం శరీరానికి ఎన్నో రకాల దుష్ప్రభావాలు కలిగిస్తుంది. అందులో కిడ్నీ ఆరోగ్యంపై కూడా గణనీయమైన ప్రభావం ఉంటుంది. సిగరెట్ వల్ల కిడ్నీలకు రక్తప్రవాహం తగ్గిపోతూ అవి బలహీనపడుతాయి. నీటిని సరిపడా తీసుకోకపోవడం వల్ల మూత్రపిండాలకు తగిన సహాయం ఉండదు. శరీరంలో తగినంత నీరు లేకపోతే మలినాలు సరిగ్గా బయటకు పోవు. దీంతో టాక్సిన్లు నిల్వవుతూ కిడ్నీలు అధికంగా పని చేయాల్సి వస్తుంది. సరైన నిద్ర లేకపోతే శరీరంలోని అన్ని అవయవాల పనితీరు బలహీనపడుతుంది. ఇందులో కిడ్నీలు కూడా ఉంటాయి. నిద్ర తగ్గితే హార్మోన్ల సమతుల్యత తప్పిపోతుంది. దీని ప్రభావం కిడ్నీల పనితీరుపై పడుతుంది. మీ కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉంటే మీకూ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇది జన్యుపరమైన విషయమే. అందుకే కుటుంబ చరిత్ర ఉన్నవారు ముందుగానే జాగ్రత్తలు పాటించడం అవసరం. కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే మన ఆహారం, జీవన విధానం సరిగా ఉండాలి. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# రెండో రోజు టోక్యోలో బిజీబిజీ..

**జపాన్ పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్ ఆహ్వానం**

**టోక్యోలోని హెూటల్ ఇంపీరియల్‌లో నిర్వహించిన భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం హాజరైంది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను ఈ వేదికపై సమగ్రంగా వివరించారు.**

భారత్-జపాన్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోలో తెలంగాణ అధికారిక బృందం భారీ ప్రెజెంటేషన్ ఇచ్చింది. టోక్యోలోని హెూటల్ ఇంపీరియల్‌లో నిర్వహించిన భారత్-జపాన్



ఎకనామిక్ పార్టనర్‌షిప్ రోడ్‌షోకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని అధికారిక బృందం హాజరైంది. ఈ కార్యక్రమంలో దాదాపు 150 మందికి పైగా పారిశ్రామిక, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న విస్తృత అవకాశాలను ఈ వేదికపై సమగ్రంగా వివరించారు. జపాన్ కంపెనీలు పరిశీలించాల్సిన రంగాలపై స్పష్టమైన దృష్టి పెట్టారు. ఈ రోడ్‌షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, "తెలంగాణ దేశంలోనే కొత్త రాష్ట్రం. కానీ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. జపాన్‌ను ఉదయించే సూర్యుడి దేశం అంటారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తోంది," అని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టోక్యో నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా చూసినట్టు వివరించారు. "ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజలు సౌమ్యులు, మర్యాదస్తులు, క్రమశిక్షణ కలిగినవారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి చాలా నేర్చుకున్నాను," అని సీఎం రేవంత్ చెప్పారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నైపుణ్యం గల ప్రతిభ, స్థిరమైన పాలన విధానాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని వివరించారు. లైఫ్ సైన్సెస్, గ్లోబల్ కెపాబులిటీ సెంటర్లు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, ఏఐ డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ వంటి రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ అనుకూలంగా ఉందని చెప్పారు. "భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తును నిర్మించాలి" అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భారత రాయబారి సిబి జార్జ్ మాట్లాడుతూ భారత్-జపాన్ మధ్య ఆర్థిక సంబంధాలు గతంలో ఎన్నడూ లేని విధంగా బలపడుతున్నాయని అన్నారు. జెట్రో (జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్) బెంగళూరు డైరెక్టర్ జనరల్ తోషిహిరో మిజుటానీ మాట్లాడుతూ, "తెలంగాణతో సహకారాన్ని మరింత బలోపేతం చేయాలన్నదే మా అభిలాష," అని పేర్కొన్నారు. ఈ వేదికపై రాష్ట్ర ప్రభుత్వం రెండు ప్రధాన ప్రాజెక్టులపై ప్రచార వీడియోలను ప్రదర్శించింది. దేశంలోనే తొలి నెట్ జీరో ఇండస్ట్రియల్ సిటీగా హైదరాబాద్‌లో నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ, అలాగే మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్‌లకు సంబంధించిన విజన్‌ను ఈ ప్రదర్శన ద్వారా ప్రపంచానికి పరిచయం చేసింది. రోడ్‌షో అనంతరం తెలంగాణ బృందం జపాన్‌లోని పలు దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా ముఖాముఖి భేటీలు నిర్వహించింది. ఎలక్ట్రానిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఎలక్ట్రిక్ వెహికిల్స్, టెక్స్‌టైల్స్, గ్రీన్ ఎనర్జీ రంగాల్లో పెట్టుబడులకు అనువైన వాతావరణం తెలంగాణలో ఉందని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ వివరించారు.

## లూధరన్ చర్చిలో ఘనంగా
# గుడ్ ఫ్రైడే వేడుకలు

**పల్నాడు/కారంపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** జిల్లా లోని స్థానిక కారంపూడిలోని లుదరన్ చర్చిలో ప్రేమాభక్తితో సంఘ పెద్దలు మరియు యూత్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే



వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ రోజున సర్వేశ్వరుడు యేసుక్రీస్తును సిలువపై వేలాడించిన రోజుగా గుర్తు చేసుకుంటూ, క్రైస్తవులు ప్రత్యే క ప్రార్ధనలు చేస్తారని పెద్దలు తెలిపారు. అదేవిధంగా యేసు క్రీస్తు త్యాగాన్ని స్మరించుకుంటారని, అలాగే క్రైస్తవ జనులు కొన్ని రోజులుగా చేస్తున్న ఉపవాస దీక్షలు ఈరోజున విరమిస్తారని, అలాగే కొన్ని ప్రాంతాలలో గుడ్ ఫ్రైడే రోజున చర్చి నుండి శిలువ యాత్రను నిర్వహిస్తారని, ప్రజలు శిలువను మోస్తూ యేసుక్రీస్తు త్యాగాన్ని గుర్తుచేసుకుంటారని తెలిపారు. యేసుక్రీస్తు త్యాగం ప్రేమ గురించి బోధించబడుతుందిని, ఈ సందర్భంగా క్రైస్తవ సంఘ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి

**హిందూపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్** మతోన్మాద వ్యతిరేక పోరాటమే జార్జిరెడ్డికి నిజమైన నివాళి అని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా




ప్రధాన కార్యదర్శి బాబావలి పిలుపునిచ్చారు. పట్టణంలోని సువర్ణ భారతి కళాశాలలో శుక్రవారం కామ్రేడ్ జార్జిరెడ్డి 53వ వర్ధంతి సభ ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన పి డి ఎస్ యూ నాయకులు. ఈ సందర్భంగా పీ డీ ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిర్మాత ఉస్మానియా అరుణతార కామ్రేడ్ జార్జిరెడ్డి అని అన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సాధారణ విద్యార్థిగా వచ్చి, అక్కడ జరుగుతున్న దౌర్జన్యాలకు ఎదురునిలిచి విద్యార్థులందరికీ అండగా నిలిచిన జార్జిరెడ్డి నేటి విద్యార్థిలోకానికి దిక్సూచి అని అన్నారు. విద్యార్థి ఉద్యమంలో ప్రగతిశీల ఆలోచనలతో, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గళం ఎత్తి, వారితో మమేకమై ఉస్మానియా విశ్వవిద్యాలయ కేంద్రంగా విద్యారంగ సమస్యలపై, విద్యార్థి హక్కులకై, విద్యార్థులపై చేస్తున్న మూకదాడులపై తిరుగుబాటు చేసిన విద్యార్థి నాయకుడు కామ్రేడ్ జార్జిరెడ్డి అని, జార్జిరెడ్డి ఏ మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాడో వారే నేడు పాలకులుగా మారి దేశంలో అరాచక పాలన చేస్తూ, దేశాన్ని విధ్వంసం చేసే విధంగా సంస్కరణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని విద్యారంగాన్ని విధ్వంసం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకొచ్చారనీ, దేశంలో మోడీషా సాగిస్తున్న అరాచక పాలనకు వ్యతిరేకంగా విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తకే ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు హామీలు ఇచ్చి నేడు హామీల అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. యువ గళం పాదయాత్రలో పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేస్తా అని చెప్పి నేడు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 3600 కోట్ల ఫీజులు బకాయిలను విడుదల చేయాలి. తల్లికి వందనం పథకం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు నాగేంద్ర రాజ మహేష్ హర్ష కుమార్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాల వ్యవహారంపై వైసీపీ తప్పుడు
# ప్రచారాలు మానుకోవాలి

**తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగా వైసీపీ వ్యవహరిస్తోంది**

**ఎన్డీయే ప్రభుత్వంలో తిరుమలకు పూర్వ వైభవం ఎమ్మెల్యే సత్యానందరావు**

**రావులపాలెం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** గోశాల వ్యవహారంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారం మానుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు



.రావులపాలెం క్యాంపు కా ర్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యా నందరావు, ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోశాలలో గోవులు మరణించకపోయినా మరణించినట్టు రాద్ధాంతం చేయడం సరికాదని, నిజాలను బయట పెడతామని వెళ్లి రోడ్డుపై బైఠాయించడమేంటని మండిపడ్డారు. టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమా కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారమని, తిరుమల లో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను, అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి, టిటిడి పాలక మండలి కి వస్తున్న మంచిపేరుచూసి ఓర్వలేక వైసీపీ రోజుకో వివాదాన్ని సృష్టిస్తోందని, నాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వ దర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలనలో తిరుమల ఎలా ఉందో భక్తులే చెపుతారని, వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించింది. ఆఖరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుందని వివరించారు. వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ కారణంగా నాడు వారు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి. వాటి నుండి దృష్టి మార్చడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దృష్ప్రాచారం చేస్తున్నారని ఎమ్మెల్యే సత్యానందరావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విల్లా మారుతీ, కొప్పిశెట్టి ప్రసాద్, బొక్క ప్రసాద్, బోడపాటి మారుతీ, మజ్జి తరుణ్, జక్కంపూడి బాలాజీ, కముజు వర ప్రసాద్, దంగేటి సాయి తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది : ఎంపి కేశినేని చిన్న

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్18 సూర్య న్యూస్.** ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులు ధైర్యంగా తమ వ్యాపారాలు విస్తరిస్తున్నారు. నూతనంగా ప్రారంభిస్తున్నారు. వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ఎస్ బ్రదర్స్ షోరూమ్ ప్రారంబోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్దార్థ కూడా పాల్గొన్నారు.



ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందువుంటుందన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. వారు ట్యాక్స్ కట్టడంతో పాటు, ఎంతో మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందున్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షో రూమ్లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తులో ఇలాంటివి మరెన్నో రావాలని ఆకాంక్షించారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.

## సెక్యులరిజాన్ని గౌరవించే ప్రభుత్వం మాది
# దైవజనులకు గౌరవభృతి విడుదల

**తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని బ్రష్టు పట్టించాలని కుట్రలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి**


**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ



కూటమి ప్రభుత్వం అన్ని మతాలను గౌరవిస్తూ సెక్యులరిజాన్ని ప్రోత్సహిస్తుందని దానికి నిదర్శనం కుటమి ప్రభుత్వం పాస్టర్ సోదరులందరినీ గౌరవిస్తూ నెలకి 5000 రూపాయలు గౌరవ వేతనం ఈరోజు విడుదల చేయడం జరిగిందని నిర్ణయం తీసుకున్న మూడు నెలల్లోనే ఈ కార్యక్రమాన్ని అమలులో పెట్టడం కుటమి ప్రభుత్వ విజయవని అన్నారు. ముఖ్యంగా మాజీ టీటీడీ చైర్మన్ వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల గోశాలపై చేస్తున్న అసత్య ప్రసారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. తిరుమల పవిత్రతను దెబ్బతీసి హిందూ ధర్మాన్ని బ్రష్టు పట్టించడానికి అసత్య ఆరోపణ చేస్తున్నారని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కు మూడు గోశాలలు ఉన్నాయని ఒకటి తిరుమలలోనూ, రెండోది పలమనేరులోను మూడవదితమ్మయ్యపాలెం లోను ఉన్నాయని 1956 లో టిటిడి గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి నెలకు 12 గోవులు ఈ మూడు గోశాలలో చనిపోతున్నాయని నెలకు 15 గోవులు గోశాలలో పుట్టటం, దానం ఇవ్వడం ద్వారా వస్తున్నాయని గోశాల ఏర్పాటు చేసిన దగ్గర నుండి ఇదే సారు జరుగుతుందని ఆయన తెలియజేశారు. వచ్చే బోర్డు మీటింగ్ అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, గండే కాశీ విశ్వనాథ్, సాంబతుల చంద్రశేఖర్, కోడూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ఎన్డీయే... ప్రభుత్వం ధ్యేయం : ఎమ్మెల్యే బుడ్డా

**వెలుగోడు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వం ధ్యేయం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రేగడగూడూరు



గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రబీలో పండించిన జొన్నలకు సరైన మద్దతు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని గ్రహించి జిల్లాకు చెందిన మంత్రులు ఎన్.ఎం.డి ఫరూక్, బిసి జనార్ధన్ రెడ్డి, జిల్లా శాసన సభ్యులతో కలిసి తాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు కలిసి జొన్న రైతులకు ప్రభుత్వం అందిస్తున్న మద్దత్తు ధరను పెంచాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించి.. క్వింటాళ్లకు రూ.3,371/- పెంచి కొనుగోలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి తెలిపారు. రైతుల ఇక్కట్లను గుర్తించి తక్షణమే స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చం నాయుడు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న
# ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి

**నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే**

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలోని రెండు వేరు వేరు వివాహ వేడుకలలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్లార్తి గ్రామంలో గిరిమల్లప్ప మనవడి వివాహ వేడుకలలో ముందుగా పాల్గొన్నారు. ఆయనకు గ్రామస్తులు మరియు వైకాపా నాయకులు ఎస్కే గిరి, దర్గన్న,





మోనేష్, తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వందవాగిలి గ్రామంలోని నల్లబోతుల శివప్ప కుమారుడి వివాహ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నూతన వధూవరులకు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మండల కన్వీనర్ షఫీవుల జడ్పిటిసి బావ శేషప్ప వైకాపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ బోర్డ్ బిల్లు ను వేత్తరేకిస్తూ
# ముస్లిమ్ సోదరులు శాంతి ర్యాలీ

**హిందూపురం ఏప్రిల్ 18సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన వక్స్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ ముస్లిమ్ సోదరులు శుక్రవారం పట్టణములో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ శాంతి ర్యాలీకి శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు యం యచ్ ఇనాయతుల్లా ,హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం.ఇ కిఫాయతుల్లా పాల్గోని మద్దతు పలికారు. శుక్రవారం పట్టణములోని అన్ని మసీదుల్లో ప్రార్ధనలు జరుపుకొన్న అనంతరం ముస్లిమ్ సోదరులు వేలాది మంది అల్ హిలాల్ పాఠశాల వద్దకు చేరుకొని అక్కడ నుండి అంబేద్కర్ సర్కిల్ మీదుగా మేళాపురం సర్కిల్ వరకు హిందూపురం పట్టణంలోని అన్ని వార్డుల నుండి వచ్చిన ముస్లిమ్ సోదరులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు ఇనాయతుల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలతో కానీ కేంద్ర ప్రభుత్వంతో గాని ముస్లిం పెద్దలు పలానా సమస్య ఉందని ప్రస్తావించ లేదన్నారు. అయినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వక్ఫుర్డ్ బిల్లును తీసుకురావడం పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఈ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున ముస్లింలు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ర్యాలీ

**హిందూపురం ఏప్రిల్18సూర్య న్యూస్** స్థానిక పట్టణంలో వేలాది మంది ముస్లిం సోదరులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో వై ఎస్ ఆర్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొని మద్దతు తెలుపుతూ, భారీ నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు





ఉషశ్రీ , హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ శ్రీమతి దీపికా వేణు రెడ్డి దీపికా వేణు రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరసన ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులకు పెద్ద ఎత్తున వాటర్ బాటిల్లు, అరటి పండ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వాక్ఫ్ బోర్డు యాక్ట్ కు వ్యతిరేకంగా జరిగే...
# నిరసనను జయప్రదం చేయండి

**గుంతకల్లు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణం లో అంబేద్కర్ సర్కిల్ మాదీనా ఆర్చ్ వద్ద గుంతకల్లు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో వాక్ఫ్ బోర్డు బిల్లు కు నిరసనగా నేడు గుంతకల్లు పట్టణంలో జరుగు భారీ ర్యాలీని జయప్రదం చేయాలని పోస్టర్లు విడుదల కార్యక్రమం చేయటం జరిగింది. ఈ సందర్భంగా గుంతకల్లు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ముస్లిం మైనారిటీల పైన దాడులు,ముస్లిం మైనారిటీల హక్కులను కాలరాయటం కులాల, మతాలు మధ్య చిచ్చు పెట్టడం పనిగా పేట్టుకున్నారు. ఈ దేశంలో ఉన్న 20 కోట్లు పైగ ఉన్న ముస్లింలు వాక్క సవరణ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. అయినప్పటికీ మైనారిటీల మనోభావాలను దెబ్బ తిసే విధంగా వాక్క బిల్లు అమలు చేయడం సిగ్గు చేటు. వాక్క సవరణ బిల్లు ద్వారా ముస్లింలకు మోలు జరుగుతుంది అంటు ఉదర మాటలు చోప్పే బిజెపి నాయకులు ఈ దేశంలో ఉన్న ముస్లింల సంబంధించిన వాక్క బోర్డులో హక్కులలో వేరే మాతల వారి ప్రమేయం ఏంటి అంటు ప్రశ్నించారు. వాక్క



సవరణ బిల్లు వల్ల ముస్లింలకు సంబంధించిన దర్గా, మజీద్, ఖబారస్తాన్ ఆస్తులను కబ్జా చేసి అంబానీ, అధాని వంటి బడ కర్పోరేట్ కంపెనీలకు బడ బావులకు కట్టబేట్టం దిని పరివర్తనం అని చెప్పరు. దేశం కోసం కాకుండా ఎన్డీఏ ప్రభుత్వం ముస్లింల వ్యతిరేకంగా పనిచేస్తుంది అన్నారు. నరేంద్ర మోడీ,అమిత్ షాలకు ఈ దేశంలో ఉన్న ముస్లింలు చిన్న చితకా పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కూడ ఏందుకు మీకు ఇంత కడుపు మంట అని ప్రశ్నించారు. నేడు గుంతకల్లు పట్టణంలో ఉన్న ఈద్గా మైదానం నుండి ధర్మవరం గేట్ ఎన్టీఆర్ సార్కిల్, పాత బస్టాండు మీదుగా పోట్టి శ్రీరాములు సర్కిల్ వద్ద వరకు జరిగే నిరసన ర్యాలిలో గుంతకల్లు పట్టణం, మండలంలో ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు, మహిళలు ఎస్సీ, ఎస్టీ ,బీసీ క్రిస్టియన్ మైనారిటీ నాయకులు వాక్ఫ బోర్డు యాక్ట్ ను వ్యతిరేకించే పార్టీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు సాద్దం, రాఫి, అబ్దుల్ అజీజ్, పరూక్, మౌలా, ఆరిప్, బందనావజ్, సిరాజ్, అబ్దుల్ భాసిద్, నావషాద్, మునిర్, మునిర్,దౌలా, దాదా ఖలాందర్, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శనివారం 19 ఏప్రిల్, 2025

### ఘనంగా వైకుంఠ శివప్రసాద్

# పుట్టినరోజు వేడుకలు

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలోని కార్యకర్తలకు అన్ని విధాలుగా అండదండలుగా ఉంటూ కార్యకర్తలే తన బలం



అంటూ సాగుతున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శివప్రసాద్ పుట్టినరోజు వేడుకలు ఆలూరు నియోజకవర్గ కేంద్రంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలోని తెలుగుదేశం పార్టీ మైనారిటీ సీనియర్ నాయకులు ముల్లా నబి రసూల్, వైకుంఠం శివ ప్రసాద్కు ఆయన పుట్టినరోజు సందర్భంగా భారీ గజమాలతో ఆయనను మరియు ఆయన సతీమణి వైకుంఠం జ్యోతిలను సత్కరించి ఇలాంటి పుట్టినరోజు పండుగలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఎలాంటి సమస్యలు ఉన్న వైకుంఠం శివప్రసాద్ ప్రతి కార్యకర్తతో కలుపుగోలుగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తారని అలాంటి వ్యక్తి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవటం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.శేషగిరి,గజహల్లి గ్రామస్తులు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చాగల్లు మండలంలో పర్యటించిన జవహర్



**కొవ్వూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** జిల్లాలోని కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న చాగల్లు మండలంలోని కలవలపల్లి గ్రామం లో శుక్రవారం మాజీ మంత్రి మరియు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె ఎస్ జవహర్ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న జవహర్ టీడీపీ నాయకులైన కొండేపాటి దుర్గాప్రసాద్ నివాసంలో గ్రామపెద్దలు మరియు నాయకులతో భేటీ అయ్యి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .

## బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ



పద్దతిలో నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండితుల వేదమంత్రాలతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో భక్తులు ,ఆలయ కార్మనిర్వాహణాధికారి, ఉప కమీషనర్ జే.ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.అమ్మవారి ఆశిస్సులకోసం వచ్చే భక్తుళకు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది.ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యం లో అన్నదానం నిర్వహిస్తున్నారని,ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు,విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని,ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.

## ప్రత్యేక పూజలందుకున్న వైష్ణవి దేవి



**చౌడేపల్లి ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండలం లోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

### భారీ వర్షంతో -భారీ ఈదర గాలులతో

# దెబ్బతిన్న ఇండ్లు

**రోడ్డుపాలైన బీద కుటుంబం..సాయం కోసం ఎదురు చూస్తున్న కుటుంబం**







**ఆళ్లగడ్డ ఏప్రిల్ 18 సూర్య న్యూస్.** మండలం లో బాచేపల్లి తండాలో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కారణంతో ఒక ఇండ్లు దెబ్బతింది ఆ ఇంటి పైకప్పు ఈదురు గాలులతో ఊడి పక్కకు పడింది ఆ సమయంలో ఆ ఇంటిలో బి చిన్న నాయక్ అతని భార్య పిల్లలు నివాసం ఉంటున్నారు హఠాత్తుగా వచ్చిన ఈదర గాలులతో కూడిన భారీ వర్షం కారణంగా అతని ఇంటి పైకప్పు ఊడడంతో ఇంట్లో ఉన్న కూలర్ మరియు డబుల్ కాట్ మంచం మరియు టీవీ వివిధ రకాల ఫర్నిచర్లు దెబ్బతిన్నాయి మరియు అదే విధంగా అతనికి ఉండటానికి ఇండ్లు లేకుండా పోయింది అతని భార్య మూగరాళు అతను కుటుంబం సాయం కోసం ఎదురుచూస్తున్నారు మాకు ప్రభుత్వం మరియు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ గారు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు మరియు అదే విధంగా ఆళ్లగడ్డ ఎమ్మార్వో గారు మరియు అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని ఆ కుటుంబం వేడుకుంది.

# వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న రైతన్నలు

**బూర్గంపాడు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సోంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం నత్త నడకన సాగటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కాటాలు పెట్టి గన్ని బ్యాగ్స్ లో నింపి రెండు రోజులు కావస్తున్న లారీలు రాక ఎగుమతులు జరగక రైతులు తీవ్రంగా నష్టపోతున్నట్టు తెలిపారు. ఓ పక్క అకాల వర్షాలతో రైతు నష్టపోతుంటే మరోపక్క అధికారుల నిర్లక్ష్యం, సమన్వయ లోపంతో రైతులను నిండా ముంచేస్తు న్నారు. గన్ని బ్యాగ్స్, యంత్రా లు, మిల్లర్ల నుంచి ఆర్డర్లు రాలేదని కొంతకాలం కాలయాపన చేసి, ఇప్పుడు కొత్తగా లారీలు రావట్లేదని లారీల కొరత ఏర్పడిందని కొత్తరకం కారణాలతో అధికారులు రైతులను నట్టేట ముంచుతున్నారు. అధికారుల లోపమా, ప్రభుత్వ పాలకుల లోపము అర్థం కాక తలలు



పట్టుకుంటున్న రైతన్నలు. అకాల వర్షాలతో ధాన్యం ఎండక రైతులు నానా అవస్థలు పడుతుంటే, ఎండిన ధాన్యాన్ని ఎగుమతి చేయుటలో విఫలమవుతున్న అధికారులు. అధికారుల తీరుతో ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముదామంటే దళారుల దందాతో ఆగమాగం, రైతుకు లాభసాటిగా ఉన్న దాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతులు లేక రైతుల ఇక్కట్లు ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎగుమతులు దిగుమతులు జాప్యం లేకుండా చూడాలని అధికారులను రైతన్నలు వేడుకుంటున్నారు.

### మత సామరస్యానికి ప్రతీకగా

# ముస్లింలు చేయూత


**చింతలపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణమునందు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్యాథలిక్ క్రైస్తవ సోదర సోదరీమణులు సిలువ మార్గము చేయుచుండగా వారికి ముస్లిం



సోదరులు మత సామరస్యానికి ప్రతీకగా క్రైస్తవులుకు బాసట గా నిలవడం అభినందనీయం అని చింతలపూడి సిఐ రాజశేఖర్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా చింతలపూడి లో ఆర్ సి యం చర్చ్ ఫాదర్ మ్యాత్యు అధ్వర్యంలో మత విశ్వాసకులు ప్రార్ధనలు చేస్తూ ముందుకి సాగారు.ఈ ర్యాలీలో ఫాదర్ మ్యాత్యు తదితరులు ప్రభు సిలువ ను మోస్తూ యేసు త్యాగాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ రహీమ్,ఎండీ జిలానీ,జమాత్ ఇస్లామీ హింద్ పెద్దలు ఎండీ అక్బర్ అలి,తదితరులు క్రైస్తవ సోదరులకు చల్లటి పానీయాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల క్రైస్తవ సోదర సోదరీమణులు, ముస్లిం మత పెద్దలు సోదరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండలంలోని హొళగుంద,హొన్నూరు క్యాంపు,ఎం.డి.హళ్ళి, ఇంగళదహాళ్,హెబ్బటం, వందవాగిలి, గజ్జహల్లి తదితర



గ్రామాలలో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను ఆయా సంఘాల క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక హొన్నూరు క్యాంపు నందు పాస్టర్ ప్రభాకర్, మరియు హొళగుంద మండల కేంద్రంలోని చర్చిలలో పాస్టర్లు గుడ్ ఫ్రైడే ను ఉద్దేశించి ప్రపంచ శాంతి కొరకు తన జీవితాన్ని అర్పించిన ఏసుప్రభువు యొక్క జీవితం అందరికీ ఆదర్శంగా ఉండాలని అన్నారు. అలాగే ఏసుక్రీస్తును సిలువపై ఎక్కించిన దినంగా గుడ్ ఫ్రైడే ను జరుపుకుంటారు అన్న విషయాన్ని అందరికీ తెలియజేశారు. క్రైస్తవ సోదరులత ప్రత్యేక ప్రార్థనలు జరిపి ఆ దేవదేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళికి సన్మార్గం తీసుకువచ్చేందుకొరకు తన జీవితాన్ని సైతం ప్రాణార్పణ చేసి సమస్త మానవాళి కోసం రక్తాన్ని చిందించారని అలాంటి మహోన్నత వ్యక్తి అడుగుజాడల్లో అందరూ నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా క్రైస్తవ సంఘ పాస్టర్లు, పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ గా

## బాధ్యతలు స్వీకరించిన అంబటి రాంబాబు



**చింతలపూడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్** చింతలపూడి నగర పంచాయతీ కమిషనర్ గా అంబటి రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ నగర పంచాయతీలో ఎక్కడ పారిశుధ్య పనులుగాని, మంచినీటి సౌకర్యాలు గాని, డ్రైనేజీల వ్యవస్థ గాని ఎక్కడా ప్రజలకు అసౌకర్యాలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉంటూ నగర పంచాయతీని అభివృద్ధి పదంలో నడిపిస్తానని అన్నారు.

### వైఎస్ఆర్సిపి కోవూరు నియోజకవర్గ మహిళా సమన్య కమిటీతో

## మాజీ మంత్రివర్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్

**కోవూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్** జిల్లా లోని కోవూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి కోవూరు నియోజకవర్గ మహిళా సమన్వయ కమిటీ పేర్లు ఖరారు చేయడం



జరిగిందినూతనంగా నియమించిన వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కోవూరు నియోజకవర్గ మహిళా సమన్వయ కమిటీ సభ్యులతో మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర వైసీపీ పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు లోని వారి నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించి పార్టీ బలోపేతానికి ఏ విధంగా కృషి చేయాలో మహిళా కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డీసీ ఎమ్మెస్ మాజీ ఛైర్మన్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి వీరి చలపతి రావు , ఏపీ ఎల్ డి ఏ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ , వైసీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షులు పూండ్ల అచ్యుత్ రెడ్డి , విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు కాటంరెడ్డి నవీన్ రెడ్డి , బుచ్చిరెడ్డిపాలెం మండల అధ్యక్షులు చేర్లో సతీష్ రెడ్డి , బుచ్చి నగర అధ్యక్షులు షేక్ షాహుల్ , కోవూరు మండల పార్టీ అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి , కోవూరు టౌన్ అధ్యక్షులు శివుని నరసింహారెడ్డి , కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు చెమట శేషగిరి పాల్గొన్నారు.

# ఆలూరులో భారీ వర్షం

**ఆలూరు (రూరల్)ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో ఉరుములు, మెరుపులు, వడ గండ్లతో భారీ వర్షం కురిసింది. దీంతో వేసవి కాలంలో ఎండ తీవ్రత తట్టుకోలేక అల్లాడుతున్న మండల ప్రజలకు వేడి నుంచి ఈ వర్షం ఎంతో ఉపశమనాన్ని కలిగించింది. రోజు తీవ్ర ఎండతో



అల్లాడిన పట్టణవాదులకు మధ్యాహ్నం ఇటు భారీ వర్షం కురవడంతో ప్రజలు సేద తీరారు. అంతేకాకుండా కురిసిన భారీ వర్షం అరగంట పాటు ఈదురు గాలులతో ,వడగండ్లతో వర్షం కురవడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. అంత భారీ వర్షం కురిసినా కూడా ఎక్కడా కూడా ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకపోవడంతో ప్రజలంతా హాయిగా ఊపిరి పీల్చుకున్నారు.

## జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే

**జగ్గయ్యపేట ఏప్రిల్18 సూర్య న్యూస్** జీసస్ మహా త్యాగానికి ప్రతీక గుడ్ ఫ్రైడే అని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఊ అన్నారు.శుక్రవారం గుడ్ ఫ్రైడే సందర్భంగా జగ్గయ్య పేట పురవీధులలో క్రైస్తవుల తో కలిసి సిలువను భుజాన




ఎత్తుకొన్నారు.ఆర్సియం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# క్రైస్తవ మతం ముసుగులో పాస్టర్ లను, క్రైస్తవులను మోసం చేసిన జగన్

**దళితుల, క్రైస్తవుల అభ్యున్నతే తెదేపా లక్ష్యం**

**గుడ్ ఫ్రైడే సందర్భంగా 30 కోట్ల నిధులు విడుదల చేసిన నారా లోకేష్...మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు**

**మాచర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** క్రైస్తవ మతం ముసుగులో పాస్టర్ లను, క్రైస్తవులను మోసం చేసి, దళిత డాక్టర్ సుధాకర్ చనిపోవడానికి కారణం ఆ జగన్ అని, అదేవిధంగా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ని హత్య చేసి డోర్ డెలివరీ చేసినప్పుడు ఎక్కడున్నాడో ఈ జగన్ అని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు దుయ్యబడ్డారు. అదేవిధంగా మాచర్ల నియోజకవర్గంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన 125 మంది దళితులను గ్రామము నుండి తరిమేసిన ఘనత జగన్ ప్రభుత్వానికి చెందుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో దళితులపై, పాస్టర్లపై జరిగిన దాడులను గుర్తుంచుకొని, నాడు యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన మాటగా రాష్ట్రంలో 8427 మంది పాస్టర్ లకు, ఏడు నెలలకు గాను 35000 రూపాయల చొప్పున గుడ్ ఫ్రైడే కి ఒకరోజు ముందే 30 కోట్లు నిధులు విడుదల చేశారని, అదేవిధంగా మిగిలిన కొంతమంది పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చే విధంగా సూచనలు పంపారని గుర్తు చేశారు. అంతేకాకుండా 270 చర్చిల నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకె చెందుతుందని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు అన్నారు. ఎస్సీలు



ఆర్థికంగా బలపడటానికి ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి, ఎస్సీలకు కార్లు, ఆటోలు, వ్యవసాయ ఉత్పత్తులు, పరికరాలను, వృత్తి సంబంధించిన పనిముట్లు ఇచ్చి ఆర్థికంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. అదేవిధంగా పేద విద్యార్థిని, విద్యార్థులు అంబేద్కర్ విదేశీ విద్యా విధానం ద్వారా విదేశాలకు పంపించి, ఉన్నత చదువుతోపాటు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత టిడిపి పార్టీకే చెందుతుందని అన్నారు. నీ ప్రభుత్వంలో ఒక్క రుణమైన మంజూరు చేసావా జగన్ రెడ్డి అని ప్రశ్నించారు. దళితులు వ్యవసాయం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని వారి కోసం భూమిని కొనుగోలు చేసి, ఆ భూమిని పంపకాలు చేసిన ఘనత చంద్రబాబు దక్కుతుందని అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్ గవర్నర్ ఆమోదం హర్షించదగ్గ విషయమని, ఎన్నికల సమయంలో ఎస్సీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చిన కూటమి ప్రభుత్వం. నాడు 1997 లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పై చంద్రబాబు ఆమోదించి, లోక్సభకు పంపించారని, కానీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి వ్యతిరేకిస్తూ కోర్టులో వేశారని గుర్తు చేశారు. ఏదైతే మాచర్ల నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో 125 మంది దళితులను గ్రామం నుంచి పంపించారో వారిని హక్కున చేర్చుకొని, వారికి ఆర్థిక సహాయం, రుణాల మంజూరు చేసిన ఘనత టిడిపిదే అని అన్నారు. ఈ సమావేశంలో తిక్క కొండలు, దుర్భాకుల ప్రసాదు బ్రహ్మం గాజులు ఆంజనేయులు మస్తాన్ కోటేశ్వరరావు శివ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## కార్యకర్తను పరామర్శించిన
# వైసిపి నాయకులు

**పామిడి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గత రెండు రోజుల కిందట కొండాపురం గ్రామానికి చెందిన జంగాల నరసింహులు టూ వీలర్ లో



ప్రమాదవశాత్తు చిన్న గాయాలు అయినందున విషయం తెలుసుకున్న టువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ చెన్నకేశవరెడ్డి టౌన్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి దేశాల మేరకు జంగాల నరసింహులు పరామర్శించారు అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అంతా మంచి జరుగుతుంది ఎందుకంటే మనం ప్రజలకు మంచి చేస్తాం కనుక మనకు ఎల్లప్పుడు దేవుడు అండగా ఉంటాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల సుధాకర్, బోయ రమణ,ఎల్లప్ప, కొండాపురం రామంజి, శీన, సూరి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

## గంగాలమ్మ జాతరకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు
# ఆహ్వానం పలికిన ఆలయ కమిటీ

**జగ్గంపేట ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** మండలం లో గోకవరం గ్రామ దేవత శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఏప్రిల్ 20 వ తేది నుండి 23వ తేదీ




వరకు అంగరంగ వైభవంగా జరుగుతాయి ఈ జాతర మహోత్సవాలకి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కి ఆహ్వాన పత్రం అందించి ఆహ్వానించిన శ్రీ గంగాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు నాగులకొండ శివరాం, ఏనుగు శ్రీనివాసరావు, చిటికెల పాండు సంగుల చక్కెర రావు, ఎలుగుబంటి చంటిబాబు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోకవరం శ్రీ గంగాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు 20వ తేదీ నుండి 23వ తేదీ వరకు ఘనంగా నిర్వహిస్తున్నామని మొదటి రోజు జాతర, రెండో రోజు గరగల నృత్యం, మూడో రోజు ఆఖరి రోజు ఉదయం నుండి కోలాటం నిర్వహిస్తామని అనంతరం ఉదయం 11 గంటల నుండి ఎమ్మెల్యే గారి ఆశీస్సులతో ప్రజల సహకారంతో గొప్ప మహా అన్నదానం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జ్యోతుల నెహ్రూని, జ్యోతుల నవీన్ ని ఆహ్వానించేందుకు విచ్చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, సూరంపాలెం ప్రాజెక్టు కమిటీ చైర్మన్ ఉంగరాల రాము, గోకవరం మండలం టిడిపి అధ్యక్షులు మంగ రౌతు రామకృష్ణ, సీనియా టిడిపి నాయకులు జంపన సీతారామచంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు నియోజకవర్గం
# అభివృద్ధికి సహకరించండి

: ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్లు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహం నందు జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు టి.జి.వి భరత్ మరియు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్ సమక్షంలో జిల్లా ప్రజాప్రతినిధులు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం హాజరై గుంతకల్లు నియోజకవర్గం గుత్తి చెరువుకు నీళ్లు తీసుకురావడానికి 2 కోట్ల రూ నిధులు విడుదల చెయ్యాలని అలాగే నియోజకవర్గం లోని పలు గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మంత్రి టి.జి.వి భరత్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో అనంతపురం జిల్లా ప్రజా ప్రతినిధులు, అనంతపురం పార్లమెంట్ సభ్యులు మరియు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఏసు క్రీస్తు మహా త్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే

**ఎన్టీఆర్ బ్యూరో ఏప్రిల్18 సూర్య న్యూస్:** ప్రపంచ మానవాళి పాప విముక్తి కోసం ఏసు క్రీస్తు చేసిన అంతిమ త్యాగానికి ప్రతీకగా గుడ్ ఫ్రైడే జరుపుకుంటామని ఎంపి కేశినేని



శివనాథ్ (చిన్ని) అన్నారు. గుడ్ ఫ్రైడ్ సందర్భంగా శుక్రవారం మైలవరం నియోజకవర్గం ఇబ్రహీం పట్నం మండలంలోని మూలపాడు గ్రామంలోని ఆర్సిఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం శిలువ మార్గం కార్యక్రమంలో శిలువ మోసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు ఏసుక్రీస్తు శిలువ మోస్తూ, శరీరంలోకి మేకులు దించిన సమయంలో కూడా ఆ దేవదూత శాంతినే ప్రభోదించాడన్నారు. అందుకే ఆ ప్రభువు చూపిన మార్గం అనుసరణీయమని తెలిపారు. ప్రజలందరూ ప్రేమ,కరుణ,జాలి,దయ,క్షమాగుణం, ఓర్పు, సహనంతో జీవించేలా చూడాలని ఆ ప్రభువును ప్రార్థించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మూలపాడు గ్రామ అధ్యక్షుడు కాకి నాగరాజు, ఇబ్రహీంపట్నం మండల పార్టీ అధ్యక్షుడు రామినేని రాజా, రాష్ట్రకార్యనిర్వహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి గరికపాటి శివ, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాలపరిమితి ముగిసిన వారు లైసెన్సు రెన్యువల్ చేయించుకోవాలి

కొవ్వూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ : జిల్లా వ్యాప్తం గా ఫైర్ క్రాకర్స్ ను తయారు చేసే యూనిట్స్ పరిశీలించిన కలెక్టర్ పి ప్రశాంతి యూనిట్స్ వద్ద తగిన భద్రతా ప్రమాణాలను



పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె గురువారం నాడు కొవ్వూరు మండలంలోని ఐ పంగిడి లో ఉన్న అగ్నిమాపక గోడౌన్ లో మంటలు చెలరేగిన ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించి ఈ ఘటనలో ఎవరికి కూడా ప్రాణ నష్టం జరగలేదు అని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాల పరిమితి ముగిసిన వాళ్ళు వెంటనే లైసెన్సులు తీసుకొనేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మానవాళి శాపాన్ని తొలగించడానికి ఏసుక్రీస్తు మృతి పొందను

## - మన్నా చర్చ్ పాస్టర్ బర్నబాస్

**రైల్వే కోడూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** గుడ్ ఫ్రైడే పండుగ వేడుకలో భాగంగా క్రైస్తవ సోదరులు భక్తిశ్రద్ధలతో 40 రోజులు పాటు చేపట్టిన ఉపవాస దీక్షలు క్రీస్తు శ్రమలను జ్ఞాపకం చేసుకుంటూ పరిశుద్ధంగా ఆచరించి ఉపవాస దీక్షలతో మన్న చర్చిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలో క్రైస్తవ విశ్వాసులు పాల్గొని క్రీస్తు సందేశాన్ని అందులో ఉన్న పరమార్థాన్ని విశ్లేషణ ద్వారా పాస్టర్ బర్నబాస్ విశ్వాసులకి వివరించారు గుడ్ ఫ్రైడే సందర్భంగా పాస్టర్ బర్నబాస్ మాట్లాడుతూ క్రీస్తు జీవితం క్రైస్తవులకి ఇస్తా అనుచరులకి మార్గదర్శకమని అన్నారు సెలవలు ఏసు క్రీస్తు ప్రభువు ఏడు మాటలు అని ప్రేమ సందేశముగా మాలవారి రక్షణార్థమై పలకడం జరిగిందన్నారు తండ్రి మీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు గనుక వీరుని క్షమించు ఏసుక్రీస్తుని శిలువ శిక్షకు అప్పగించేందుకు తీసుకువెళ్లే బట్టలను ధనం సంపాదన కోసం కక్కుర్తి పడి ఏసుక్రీస్తును గూర్చిన సమాచారాన్ని అందించిన శిష్యుణ్ణి క్షమించమని పలకడం మాటను గమనించినట్లయితే దేవుని దయాక్షమాగుణం పరమార్థంలో దాగి ఉందన్న సంగతి తెలుసుకోవచ్చునన్నారు నేడు నీవు నాతో కూడా పరదేశిలో ఉందో అన్న రెండవ మాటను బట్టి పాపి తన పాపమును విడిపించి పెట్టి మారుమనస్సు పొందిన వానికి క్షమాపణ తో పాటు మోక్షం ప్రాప్తిస్తుందని వెల్లడవుతుందన్నారు అమ్మ ఇదిగో నీ కుమారుడు యోహాను ఇదిగో నీ తల్లి అన్న మూడవ మాటను అధ్యయనం చేయడం ద్వారా తండ్రి అయిన దేవుడు భూమ్మీద తనకి ఇవ్వబడిన బాధ్యతను విడిచిపెట్టకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మానవాళి వలె మానవ సంబంధాన్ని తల్లితండ్రులను నిర్లక్ష్యం చేయకూడదు వారి బాధ్యతలు ను కొడుకుగా నిర్వర్తించాలన్న అంశం తేటతెల్లమవుతుందన్నారు ఎలి ఎలిలామా సబత్త నా దేవా నా దేవా నన్నేల చేయు విడిచితివి ఆత్మలో శోధింపబడిన తర్వాత మోయలేని మానవాళి పాపాన్ని శాపాన్ని సిలువ మాను మీద మోస్తూ ఉన్నప్పుడు పాపమెరుగని పరిశుద్ధుడైన




మానవుడుగా వచ్చిన దేవుడైన ఏసుక్రీస్తు ఆత్మ స్వరూపంలో ఉన్న దేవుడైన సృష్టికర్తకు ఇంతటి పాపముగా చేస్తే శాపం మోపబడి నన్నేలా చెయ్యి విడిచితవని శరీర స్వరూపిగా ఆత్మ అయినా దేవునికి మొర పెడుతున్నట్టు గమనించవచ్చును అన్నారు దప్పిక గొనుచున్నాను అన్నమాట బైబిల్ వ్యాఖ్యానంలో నుండి గమనిస్తే మానవాళి పాపాన్ని శాపాన్ని తొలగించి ఆత్మలను పరమాత్మని వద్దకు చేర్చడానికి ఆత్మల విషయమై మనుషుల ఆత్మను రక్షించడానికి దప్పిక కొనుచున్నాను మార్గము సరాలం చేసి ఎదురుచూస్తున్నాను అన్న విషయం తెలుస్తుందన్నారు సమాప్తమైనది అన్న మాటను బట్టి చూస్తే శత్రువులను క్షమించాలని మారుమనస్సు పొందిన వారికి పరలోక మోక్ష రాజ్యం సంప్రాప్తిస్తుందని ఈ భూమి మీద దేవుడు మనకు ఇచ్చిన తల్లిదండ్రులను కుటుంబ బాధ్యతలన్నింటిని సక్రమంగా నిర్వర్తించాలని దేవుడు పాపంలో ఉన్న మనిషిని ప్రేమిస్తూ పాప శాపాన్ని ద్వేషిస్తున్నాడని ద్వేషిస్తూ పాప శాపం మోపబడి శరీర రూపంలో ఉన్న రక్తసిక్తమైన పరిశుద్ధ దేహం కలిగి ఉన్న తన కుమారుడైన ఏసుక్రీస్తుని రక్తం చిందింపకుండా పాప విమోచన లేదన్న కారణం చేత వధకు తేబడిన గొర్రె పిల్ల వలె సిలువ మరణానికి అప్పగించి సర్వలోక మానవాళి రక్షణార్థమై మానవులపై ఉన్న ప్రేమతో మానవాళి ఆత్మలను రక్షించుటకు ఒంటరిని చేసి పాపపు ముల్లును విరచి మానవాళి శాపాన్ని తొలగించి సిలువలో రక్షణ యాగం ద్వారా మనిషికి దేవుడికి మధ్య ఉన్న పాపకు అడ్డుగోడలను తొలగించి మోక్షానికి మార్గం సరాలం చేయడు జరిగిందన్నారు సమాప్తమైనది అన్న మాట పరమార్థం గమనించినట్లయితే తండ్రి అయిన దేవుడు శరీరధారిగా ఏసుక్రీస్తును పంపిన మానవాళి పాపాలకు క్షమాపణ రక్షణ కార్యం సిలువ శిక్ష ద్వారా మానవాళి పాపాల ద్వారా వచ్చే శాపాలు శాపానికి ఉన్న బలం తద్వారా ఆత్మకు రెండో మరణమైన ఆరని అగ్ని గుండానికి మనిషి చేయకుండా రక్షణ కార్యాన్ని సమాప్తం చేసి ఉన్నానని ఏసుక్రీస్తు శిలువపై చెప్పిన ఆరో మాట గమనిస్తే తెలుస్తుంది అన్నారు తండ్రి నీ చేతికి నా ఆత్మను అప్పగించుచున్నాను అన్నమాట చూస్తే ఏసుక్రీస్తు జనన మరణాలు ఆత్మ స్వరూపిక దేవుడిగా ముందుగానే తనకు తెలుస్తున్నట్లు ఏడవ మాట పరిశీలించడం ద్వారా తెలుస్తుందన్నారు మరణం తర్వాత ఆత్మకు తీర్పు ఉంటుందన్న అంశం కూడా తెలుస్తుందన్నారు సృష్టించిన సృష్టికర్త వద్దకు ఆత్మ చేరితేనే పరమార్థం మనిషి జన్మకు సార్థకం అవుతుందని మనిషి ఆత్మకు శాంతి చేకూరుతుందని గుడ్ ఫ్రైడే పండుగ సందర్భంగా మంగంపేట మన్న చర్చ్ పాస్టర్ బర్నబాస్ గుడ్ ఫ్రైడే సందేశాన్ని అందించారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ విశ్వాసులు క్రీస్తు అభిమానులు మంగంపేట మన్న చర్చ సంఘస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి,
# వడదెబ్బ నుండి కాపాడాలి

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** ఉపాధి కూలీల పని ప్రదేశాలలో టెంట్లు ఏర్పాటు చేసి,వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని ఉపాధి హామీ కూలీలు అన్నారు.



ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాల్లో టెంటు లేక చుట్టుపక్కల ఉన్న చెట్ల కొమ్మలను నీడగా ఉపయోగించుకొని పనిచేస్తున్నారని తక్షణమే అధికారులు వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడాలని, ప్రతి గ్రూపుకు టెంట్లు ఏర్పాటు చేసి ఉపాధి కూలీలను కాపాడాలన్నారు. అలాగే పెండింగ్ బిల్లులు ఇవ్వాలనీ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారం, వారం కొలతలు కొలిచి పే స్లిప్పులు ఇవ్వాలనీ కోరారు. ఉపాధి హామీ కూలీలకు ఎప్పటికప్పుడు ఉపాధి వేతనాలను మంజూరు చేసి వేసవిలో వారు పడుతున్న ఇబ్బందిని వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

# బిఎస్ షేక్షావలి కుటుంబ సభ్యులకు పరామర్శ

## పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న ఎస్వీ సతీష్ రెడ్డి

**వేంపల్లె ఏప్రిల్ 18సూర్య న్యూస్** వైసిపి నాయకుడు బిఎస్ షేక్షావలి తండ్రి బిఎస్ జాఫర్ సాబ్, మృతి పట్ల వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్ రెడ్డి కుటుంబ సభ్యులను



పరామర్శించారు. జాఫర్ సాబ్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి స్వగృహానికి చేరుకుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జాఫర్ సాబ్ గురించి తన చిన్న నాటి సందర్భాల్లోని జ్ఞాపకాలను ఎస్వీ సతీష్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యుల యోగ క్షేమాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్, మైనారిటీ నాయకులు మునీర్, షామీర్, నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్, మోహన్ పవార్, కుటుంబ సభ్యులు జాకీర్, మహమ్మద్, మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## దీవెస్ లేబోరేటరి వారి ఉద్యోగ నియామకాలకు
# విశేష స్పందన

**జగ్గయ్యపేట ఏప్రిల్18 సూర్య న్యూస్** జగ్గయ్యపేట జెఆర్సి, విశ్వ భారతి డిగ్రీ కళాశాలలో శుక్రవారం దివిస్ లేబరేటరీ వారు ఉద్యోగ నియామకాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూల కోసం జగ్గయ్యపేట, నందిగామ పరిసర ప్రాంతాలలోని బీ ఎస్ సీ చదివిన సుమారు 60 మంది నిరుద్యోగ యువతీ,యువకులు హాజరైనారు. దీవ్సె లేబరేటరీస్ హెచ్ ఆర్ మేనేజర్ హరికృష్ణ హాజరైన అభ్యర్థులకు నైపుణ్యాలను



పరిశీలించి ఎంపిక చేశారు. ఎంపిక అయిన వారి జాబితాని త్వరలో కంపెనీ ద్వారా కళాశాలకు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్య సభ్యులు. రంగాపురం నరసింహారావు,ఈశ్వరయ్య శెట్టి, ఉదయభాస్కర్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ .రమేష్, వైస్- ప్రిన్సిపల్ జల్లా తిరుపతిరావు,డైరెక్టర్లు వెంకటేశ్వరరాజు, నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న....
# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు గుర్తుతెలియని వ్యక్తి ఎర్రగుంట్ల పరిదిలో రైలు ప్రమాదంలో మరణించగా మృతదేహాన్ని



ఉంచగా అంతిమ సంస్కరణలు చేయడానికి నాలుగు రోజులు బంధువులు ఎవరు లేకపోవడంతో ఎర్రగుంట్ల రైల్వే పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సుబహాన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,అహమద్ హుస్సేన్, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు పాపిశెట్టి వెంకట లక్షుమ్మ, సుమన్ బాబు,శ్రీరామ్,ప్రసన్న కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.


# బ్రహ్మన్నకు జన్మదినోత్సవం సందర్భంగా ప్రజలు బ్రహ్మరథం

## జన సంద్రోహం నడుమ జన్మదిన సంబరాలు...జై.. జేబీఆర్.. అంటూ జయజయ ధ్వానాలు

### భారీ గజమాలతో స్వాగత నీరాజనాలు.. బారులు తీరిన అభిమానం

**మాచర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం మాచర్ల పట్టణంలో భారీ జన సంద్రోహం నడుమ అంబరాన్ని తాకాయి. ముందుగా శ్రీశైలం రోడ్డులోని శ్రీ పెద్దాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి.., అభిమానులు ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. కిక్కిరిసినపోయిన రోడ్లు.., డీజే మోతలు.., అభిమానుల నృత్యాలు.., బారీ గజమాలలు నడుమ ర్యాలీ ఆలయం వద్ద నుంచి పట్టణ పురవీధులను కలుపుతూ బోటుమీద వివిఎన్ గార్డెన్ వరకు ఈ భారీ ర్యాలీ సాగింది.







**కనీవిని ఎరుగని రీతిలో భారీ ఏర్పాట్లు:-** 2024 సాధారణ ఎన్నికల్లో జూలకంటి ఘన విజయం సాధించిన తరువాత ఎమ్మెల్యే హొదాలో జరిగిన జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు, కూటమి నాయకులు పండుగులా జరుపుకున్నారు. గత 10 రోజులుగా నియోజకవర్గం పరిధిలో అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించారు. గురువారం పొద్దుపోయిన తరువాత భారీ కేకులను కట్ చేసి.., బాణాసంచ కాల్చి ఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు.. అనంతరం శుక్రవారం ఉదయం నుంచే కూటమి పార్టీల శ్రేణులు పెద్ద సంఖ్యలో భారీ ర్యాలీలో పాల్గొని.., బ్రహ్మారెడ్డికి బ్రహ్మరథం పట్టారు. జై జేబీఆర్ అంటూ .. కేరింతలు కొడుతూ.., అభిమానాన్ని చాటుకున్నారు. పట్టణంలోని రింగ్ రోడ్డు సెంటర్ లో నిమ్మకాలు, వివిధ రకాల పూలతో చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అలానే వడ్డె ఓబన్న విగ్రహం వద్ద గుమ్మడికామలతో.., మాచర్ల పార్క్ సెంటర్ వద్ద వివిధ రకాల పూలతో, బస్టాండ్ సెంటర్ వద్ద చెరుకు గడలతో, నెహ్రూనగర్ బోటుమీద బత్తాయి పండ్లతో ఏర్పాటు చేసిన భారీ గజమాలలు ఎమ్మెల్యే జూలకంటికి ఘన స్వాగతం పలికాయి.

**శుభాకాంక్షలు తెలిపేందకు బారులు:-** అభిమాన నాయకుడు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గం నలుమూల నుంచి ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వివిఎన్ గార్డెన్ వద్దకు చేరుకుని బారులు తీరారు. వేదిక పైన భారీ కేకులు కట్ చేసి..,బహుమతులు అందజేసి, ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేతో ఫోటో దిగేందుకు పోటీ పడ్డారు. అనంతరం వేదిక వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఏర్పాటు చేసిన భారీ విందు భోజనాలలో పాల్గొన్నారు. తనపై ఇంతటి ప్రేమానురాగాలు, ఆప్యాయతలు చూపుతూ..,ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతిఒక్కరికీ ఎమ్మెల్యే జూలకంటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలను నియోజకవర్గ స్థాయి టీడీపీ నాయకులు, శ్రేణులు పర్యవేక్షించారు.

సూర్య

శనివారం 19 ఏప్రిల్, 2025

### మామిడి మొక్కల ధ్వంసం చేసిన

## గుర్తు తెలియని వ్యక్తులు



**పెద్దవడుగూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిత్ర చెడు గ్రామంలో దాదాపు 105 మొక్కలను నరికేసినట్లు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సూర్యనారాయణ లక్ష్మన్న పెద్ద నారాయణ నారాయణ అనిల్ కి చెందిన మొక్కలు గురువారం అర్ధరాత్రి సమయంలో సంఘటనకు పాల్పడినట్లు తెలియచేయడం జరిగింది. సంఘటనా స్థలాన్ని డాగ్ స్క్వేర్ క్లూస్ టీం తో పోలీస్ సిబ్బంది పర్యటించడం జరిగింది.

### వ్యాపారస్తులు బాగుంటేనే

## రాష్ట్రం బాగుంటుంది

**ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**ఆర్.ఎస్ బ్రదర్స్ నూతన షో రూమ్ ప్రారంభం**

**హాజరైన ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా**

**విజయవాడ ఏప్రిల్ 18 సూర్య న్యూస్** ఎన్టీయే కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపారస్తులు ధైర్యంగా తమ వ్యాపారాలు విస్తరిస్తున్నారు. నూతనంగా ప్రారంభిస్తున్నారు.



వ్యాపారస్తులు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. బీసెంట్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఎస్.బ్రదర్స్ షో రూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాప్ చైర్మన్ రవి నాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, యువనాయకుడు బొండా సిద్ధార్థ కూడా పాల్గొన్నారు. ముందుగా ఎంపి కేశినేని, ఎమ్మెల్యే బొండా జ్యోతి ప్రజ్వలన చేసి ఆర్.ఎస్.బ్రదర్స్ యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యాపారస్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం ముందువుంటుందన్నారు. వ్యాపారస్తులు బాగుంటే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందన్నారు. వారు ట్యాక్స్ కట్టడంతో పాటు, ఎంతో మందికి ఉపాధి కల్పించటం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఇలాంటి పెద్ద పెద్ద షో రూమ్ లు రావటం ఎంతో ఆనందంగా వుందన్నారు. భవిష్యత్తు లో ఇలాంటివి మరెన్నో రావాలని ఆకాంక్షించారు. వీటి ద్వారా ఎంతో మందికి జీవనోపాధి లభించి ప్రజల జీవన విధానం మెరుగుపడుతుందన్నారు.

### ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు మరియు ఇతర సమస్యలపై

## ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమం

**ఆదోని ఏప్రిల్ 18 (రూరల్) సూర్య న్యూస్ :** వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు సుమారు పది




వారాలకు పైగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్లు పెట్టి ఫారం పండ్స్ పనులు చేపట్టాలని తీవ్ర ఒత్తిడి చేస్తుందని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏప్రిల్ 21వ తేదీన ఆదోని ఎంపీడీవో కార్యాలయం ముందు జరిగే ధర్నాలో పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే లింగన్న, మండల కార్యదర్శి డి రామాంజనేయులు పిలుపునిచ్చారు గత వారం రోజులుగా మండలంలోని కుప్పగల్లు, పాండవగల్లు, ఆరెకల్లు, ఇశ్వి, సంతే కుడ్లూరు కడితోట తదితర గ్రామాలలో ఉపాధి పని ప్రదేశంలోకి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని ఈ ఎండాకాలంలో పనిచేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం గాని, మెడికల్ కిట్టు ఇలాంటి సౌకర్యాలు కూడా కల్పించడం లేదని, అందువల్ల ఉపాధి హామీ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### ఘనంగా పోలేరమ్మ, పుట్టాలమ్మ, పెద్దమ్మ,

### లక్ష్మి నరసింహా స్వామి చెన్నకేశవ స్వామి, నాగలింగేశ్వర స్వామి,

## విగ్రహా ప్రతిష్ట వేడుకలు



**రుద్రవరం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో శుక్రవారం పోలేరమ్మ పుట్టాలమ్మ లక్ష్మీ నరసింహ, చెన్నకేశవ, నాగలింగేశ్వర స్వామి, వార్ల నూతన విగ్రహప్రతిష్ట వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం మంత్ర ,విగ్రహ, కలశ, ప్రతిష్ట ,ప్రాణ ,ప్రతిష్ట బలిహరణం, కక్ష ,జ్వాల పూర్ణాహుతి కలశ మార్జన, తీర్థ ప్రసాద వితరణ మహదా ఆశీర్వాదము కార్యక్రమాలను వేద పండితులు మంత్రాచరణ ల మధ్య ఘనంగా విగ్రహ ప్రతిష్ట వేడుకలు నిర్వహించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల భాగంగా కోలాటం, చెక్కభజన, ట్రాక్టర్ రివర్స్ పందెం నిర్వహించారు. ఉత్సవానికి హాజరైన భక్తులకు నిర్వాహకులు భోజన వసతి కల్పించారు

## ఎంపీ వేమిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు



**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** నెల్లూరు పార్లమెంటు సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి 69వ జన్మదిన శుభాకాంక్షలను మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు తెలియజేశారు. శనివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ కప్పా ప్రభాకర్ రాజు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవా తత్పరుడు, ప్రజాసేవే పరమావధిగా ముందుండి నిరంతరం ప్రజల కోసం తపించే నాయకుడు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని, విపిఆర్ ఫౌండేషన్ ద్వారా జిల్లాలోని నలుమూలల విపిఆర్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా అనేకమంది నిస్సహాయులు, పేదలకు వివిధ రకాలుగా విపిఆర్ ఫౌండేషన్ ద్వారా సేవలు చేస్తూ ప్రజాభిమానం పొందిన గొప్ప నాయకుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని కొనియాడారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన దేవుని ప్రార్థిస్తున్నానన్నారు.

### వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా...

# నల్ల బ్యాడ్జీలతో ముస్లింల నిరసన

**మహబూబాబాద్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో ముస్లింలు,మైనారిటీ సంఘాలు శుక్రవారం శాంతియుత నిరసనలు తెలిపాయి. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ.. మైనారిటీల హక్కులకు ముప్పుగా భావించే వక్ఫ్ బోర్డు బిల్లుకు ప్రతిపాదిత సవరణలకు వ్యతిరేకంగా ఈ నిరసన చేపడుతున్నామని తెలిపారు. ఈ సవరణలు ముస్లింలను మాత్రమే కాకుండా ఇతర మైనారిటీ వర్గాలను కూడా ప్రభావితం చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃపరిశీలించి సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. దీనిని ముస్లిం సమాజం, వక్ఫ్ సంస్థలను లక్ష్యంగా చేసుకునే "తిరోగమన చర్య"గా పేర్కొంది. ఈ బిల్లు వక్ఫ్ బోర్డు స్వయంప్రతిపత్తిని నాశనం చేస్తుందని, వక్ఫ్ ఆస్తులను ప్రభుత్వ నియంత్రణలోకి



తీసుకువస్తుందని వారు ఆరోపించారు. సవరించిన వక్ఫ్ చట్టంలోని అతిపెద్ద నిబంధన ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డులో, చేర్చడంపై ప్రధానంగా ముస్లిం సమాజం తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఈ చర్య వలన ముస్లింలు తమ మతాన్ని ఆచరించే స్వేచ్ఛను దెబ్బతీస్తుందని వారు ఆరోపిస్తున్నారు. ఇదే విషయం సుప్రీంకోర్టు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఇటువంటి నల్ల చట్టాలను తీసుకువచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని వారు కేంద్ర సర్కార్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు మహమ్మద్ షరీఫ్, షేక్ బాబా, షేక్ ఖాసిం పీరా, షేక్. జిలాని, షేక్ యాకుబ్ పాషా, షేక్ యాకుబ్ పాషా, షబ్బీరుద్దీన్, మహమ్మద్ గౌస్, షేక్ బడా సయ్యద్, మహమ్మద్ సలీం, షేక్ లతీఫ్, సయ్యద్ మౌలా, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి జంతువులను వేటాడే వ్యక్తిపై కేసు నమోదు

**బయ్యారం ఫారెస్ట్ రేంజి అధికారి సువర్చల**

**మహబూబాబాద్ ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** బయ్యారం రిజర్వ్ ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, బాలోజిపేట అటవీ ప్రాంతంలో వన్యప్రాణులను వేటాడి, ఉచ్చులతో వాటిని చంపి





మాంసాన్ని విక్రయించే బాలాజీ పేట గ్రామానికి చెందిన కృష్ణ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు బయ్యారం ఫారెస్ట్ రేంజ్ అధికారి సువర్చల శుక్రవారం మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ ఉమారాణి మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో అటవీ ప్రాంతంలోని అటవీ జంతువులను వేటాడుతూ, వాటిని చంపి విక్రయిస్తున్నారని సమాచారం రావడంతో, ఈ నెల 17న అటవీ ప్రాంతంలో నిఘా ఏర్పాటు చేసి వలపన్ని పట్టుకొని అటవి జంతువుల సంరక్షణ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎవరైన అటవి జంతువుల ను, వేటాడి చంపితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అడవిని రక్షించి, అడవి జంతువుల సంరక్షణ చేయడంతో పర్యావరణనికి మేలు చేకూరుతుందని, ఎవరు అడవిలోకి వెళ్ళి అడవి జంతువులను చంపే అధికారం లేదని, మానవ మనుగడకు జంతువులు ఎంతో ముఖ్యమో, అడవి సంరక్షణ చేయడం కూడా అంతే ముఖ్యమని ఫారెస్ట్ అధికారుల అన్నారు.

## గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా

**: ఎమ్మెల్యే సత్యానందరావు**

**కొత్తపేట ఏప్రిల్ 19 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని వాడపాలెం గ్రామంలో పలు అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పార్లమెంట్ సభ్యులు గంటి



హరీశ్ మాధూర్ లు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు త్రాగు నీటి సరఫరా కోసం ఇంటింటికీ త్రాగునీటి పథకం ద్వారా 89.80 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు. అలాగే 15 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన ఘన ద్రవ్య వ్యర్థ పదార్థముల నిర్వహణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యానందరావు మాట్లాడుతూ గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కొన్ని అభివృద్ధి పనులు నిర్మాణం పూర్తి కానున్నాయని త్వరలోనే వాటిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన ఎంపీ హరీష్ ధన్యవాదాలు తెలియజేశారు. ఎంపీ హరీష్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్యానందరావు కోరిక మేరకే నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నానని అభివృద్ధి కోసం కృషి చేయడంలో ఎమ్మెల్యేకు తోడుగా ఉంటానని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే సత్యానందరావు, ఎంపీ హరీష్ లకు గ్రామస్తులు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. అలాగే ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికై ఢిల్లీలో అవార్డు అందుకున్న గ్రామ సర్పంచ్ త్సామా ఆదినారాయణ మూర్తి (బాబు) ను ఎమ్మెల్యే, ఎంపీ చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ ర్యాలీ

**ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సైంటిఫిక్ డిస్పోసల్: మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు**

**మాచర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పట్టణ ప్రజలందరూ స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం లో భాగంగా ఈ వ్యర్థాలను సక్రమంగా పారవేయకపోవడం వల్ల గాలి, నీరు మరియు నేల కు కలుషితం కలుగుతుందని మాచర్ల మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు అన్నారు. ఈ వ్యర్థాలు పర్యావరణంలోకి చొరబడి తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగించే విషపూరిత పదార్థాలుగా తయారవుతాయని అన్నారు. విషపూరిత పదార్థాలను కలిగి ఉన్నందున ఎలక్ట్రానిక్ వేస్ట్ ను సైంటిఫిక్ డిస్పోసల్ చేయడంలో భాగంగా శనివారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు శ్రీనివాస థియేటర్ నుండి బస్టాండ్ వరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రోగ్రాం



నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా ఎలక్ట్రానిక్ వేస్ట్ కలెక్షన్ ర్యాలీ నందు పాల్గొని తమ వద్ద ఉన్న పనిచేయని, పనికిరాని కంప్యూటర్లు మరియు లాప్టాప్ లు, డెస్క్ టాప్ లు, మానిటర్లు, కీ బోర్డు లు, మౌస్, ప్రింటర్లు, టెలివిజన్లు మరియు డిస్ప్లే (సిఆర్టిలు, ఎల్ఈడిలు, ఓఎల్ఈడిలు, ప్లాస్మా టీవీలు, స్మార్ట్ డిస్ప్లే టీవీలు, ట్యాబ్లెట్లు) తదితర టెలి కమ్యూనికేషన్ పరికరాలు (మొబైల్ ఫోన్లు, ఆన్సర్ చేసే యంత్రాలు, ఫ్యాక్స్ యంత్రాలు), పెద్ద ఉపకరణాలు (రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మిషన్లు, డిష్ వాషర్లు, మైక్రో ఓవెన్), అదేవిధంగా చిన్న పరికరాలు (ఎలక్ట్రిక్ షవర్లు, టోస్టర్లు, కాఫీ మేకర్లు, వ్యాక్యూమ్ క్లీనర్లు), ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు (ఈసిఆర్ లు, డివిడి ప్లేయర్లు, ఎలక్ట్రానిక్ గేమ్లు, స్టీరియోలు, కాలిక్యులేటర్, ఎలక్ట్రానిక్ గడియారాలు భాగాలు), ప్రింటెడ్ సర్కిల్ బోర్డు లు, బ్యాటరీలు, కేబుల్ వైర్లు మరియు చార్జర్లను మొబైల్ ఎలక్ట్రానిక్ కలెక్షన్ వెహికల్ కు అందించవలసిందిగా కోరారు. లేదా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేస్ట్ కలెక్షన్స్ సెంటర్ నందు ఇవ్వవలసిందిగా కోరారు.

### 20 ఏళ్ల కలను సాకారం చేసిన

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- డిప్యూటీ ఎంపీడీవో పీఎం.ఎం. చక్రవర్తి**

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న ఈఓపిఆర్డీలకు డిప్యూటీ ఎంపీడీవోలుగా హోదా కల్పించడం హర్షించదగ్గ విషయ మని మండల డిప్యూటీ ఎంపీడీవో పీఎంఎం. చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ తమ పని భారాన్ని గుర్తించి తమకు హోదా కల్పించాలని గత 20 ఏళ్ళుగా తమలాగే పనిచేస్తున్న ఈవోపీఆర్డీలందరూ పోరాడుతున్నారని వారందరూ చేసిన పోరాటానికి నేడు ఫలితం లభించటం అందరికీ శుభపరిణామం అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని శాఖలలో పంచాయతీరాజ్ శాఖ ఎంతో కీలకంగా అభివృద్ధిలో పనిచేస్తుందని అలాంటి శాఖ ద్వారా



పనిచేస్తున్న తమకు ప్రభుత్వం గుర్తింపునిచ్చినందుకు ప్రభుత్వ పెద్దలకు మరియు పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజకు తమంత రుణపడి ఉంటామని అన్నారు. దీని ద్వారా తమకు ఈవోపీఆర్డి నుండి డిప్యూటీ ఎంపీడీవో గా హోదా కల్పించడంతో ఎంపీడీవో పదోన్నతిలో 60 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీవో నెంబర్ 35 విడుదల చేసిందని ఇందుకు తామంతా ఎంతో సంతోషిస్తున్నామన్నారు.

# మాచర్లకు ఏం చేశావ్ పిన్నెల్లి..!

**రాజకీయ సన్యాసం చేసి..శరణు కోరు**

**వచ్చే ఏడాది వరికపూడిని పూర్తి చేస్తాం**

**అన్నీ రంగాలను కూల్చిన ఘనత జగన్ రెడ్డిదే..**

**ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ధ్వజం**

**మాచర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మాచర్ల నియోజకవర్గాన్ని అన్నీవిధాలుగా సర్వనాశనం చేసి..వరికపూడిశెల పూర్తి చేయకుంటే రాజకీయ సన్యాసం చేస్తానని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట తప్పారని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే జూలకంటి జన్మదినం సందర్భంగా నెహ్రూనగర్ బోటు మీద వివిఎన్ గార్డెన్ నందు అభిమానులు ఏర్పాటు చేసిన వేడుకల్లో ఆయన పాల్గొని, మాట్లాడారు. మాచర్ల నియోజకవర్గానికి ఏం చేశావ్ పిన్నెల్లి అని నిలదీశారు. 15 ఏళ్లుగా నియోజకవర్గాన్ని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి, నాశనం చేసిన నీవు భేషరతుగా ప్రజలకు క్షమాపణలు చెప్పి..శరణు కోరు అని పిన్నెల్లిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలానే జగన్ రెడ్డి అన్ని వ్యవస్థలను కూల్చి..చేసిన పాపాలే నేడు ఏపీకి శాపాలుగా మారాయన్నారు. కులాలు,మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి, రాజకీయ పబ్బం గడిపేందుకు వైసీపీ కుట్రలు పన్నుతుందని



దుయ్యపట్టారు. ఐదేళ్ల వైసీపీ అవినీతి పాలనలో అరాచకం, అవినీతి, దోపిడి, దౌర్జన్యాలు, దాడులపై శ్వేత పత్రాలను విడుదల చేశామని గుర్తు చేశారు.

**రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోంది:-** కూటమి ప్రభుత్వ హయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏపీ ప్రజలు సుపరిపాలన చూస్తున్నారని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ఉద్ఘాటించారు. మాచర్ల నియోజకవర్గాన్ని అత్యంత ప్రాముఖ్యమైన నియోజకవర్గంలా తీసుకుని, అభివృద్ధి చేస్తానని ఆనాడు చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి.. పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. జల్ జీవన్ మిషన్ ద్వారా రూ. 800 కోట్ల పైచిలుకు నిధులు తాగునీటికి కేటాయించగా.. రహదారులకు, మౌళిక వసతులకు పెద్దఎత్తున నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. కేంద్రీయ విద్యాలయానికి రూ. 25 కోట్లు, సాగర్ లో టూరిజం అభివృద్ధికి రూ. 25 కోట్లు, అమృత స్కీం కింద రూ. 100 కోట్లు, సెంట్రల్ రోడ్డు ఫండ్ కింద రోడ్లకు రూ. 115 కోట్లు వంటివి ఎన్నో నిధులు మాచర్లకు కూటమి ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. ఈ వేడుకల్లో మాచర్ల నియోజకవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు
# పేదరికం నుండి బయటపడుతున్నారు

**గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ లాంటి ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ల ద్వారా భారతదేశ మరింత అభివృద్ధి చెందుతుంది**

**కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి**

**కర్నూలు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడుతున్నారని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు. శుక్రవారం గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ సైట్ ను పరిశీలించిన అనంతరం మంత్రి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం అన్నారు..ప్రస్తుతం మనము అభివృద్ధి చెందడంలో ప్రపంచంలో 5వ స్థానంలో ఉన్నామని త్వరలోనే 3వ స్థానానికి చేరుకుంటాము అన్నారు.. గత 10 సంవత్సరాల నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి పరిపాలనలో దేశం అగ్రగామిగా దూసుకొని పోతుందన్నారు.దేశంలో 10 సంవత్సరాల క్రిందట 18 వేల 700 గ్రామాలకు కరెంటు తీగలు అనేవి ఉన్నాయని తెలియకుండా ఉన్నవారికి మన ప్రభుత్వంలో కరెంటు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు.. ప్రస్తుతం ప్రతి ఇంటిలో కరెంటుతో పని చేసే వస్తువులు ఉన్నాయన్నారు.. పిఎం సూర్యగర్ పథకం ద్వారా పేదలు తక్కువ ఛార్జ్ లకే విద్యుత్ వినియోగించుకుంటున్నారన్నారు.. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాల వల్ల ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ఇది కేంద్ర ప్రభుత్వ పని చేసే విధానమని తెలిపారు. ఈ ప్రాజెక్టు వల్ల తను చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉన్నాను అన్నారు.. ఎందుకంటే ఇది ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టు అని ఒకసారి వాడిన నీటితో విద్యుత్ ఉత్పత్తి చేయడం అదే నీటిని మళ్లీమళ్లీ వినియోగించుకుని విద్యుత్తు ని ఉత్పత్తి చేయడం అనేది చాలా మంచి విధానం అన్నారు. ఈ విధమైన ఆలోచనలు మరియు యూనిక్ ప్రాజెక్టు వల్ల దేశం మరింత అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఇటువంటి ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వము ఆహ్వానిస్తుందని మరియు వీటికి ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.. ఈ ప్రాజెక్టు 60 సంవత్సరాలు పైగా పనిచేసే సామర్థ్యం కలదని ఈ ప్రాజెక్టు అతి త్వరలో పూర్తి సామర్థ్యంతో పనిచేస్తుందన్నారు.. కేవలం సోలార్ విద్యుత్ పైనే ఆధారపడి ఉండకూడదని ప్రత్యామ్నాయంగా గాలి విద్యుత్తు, నీటి విద్యుత్తు ను వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు..ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్‌లో 4,000 %వీఔ% సౌర, 1,000 %వీఔ% పవన మరియు 1,680 %వీఔ% పంప్ చేయబడిన జలవిద్యుత్ ఉత్పత్తి ఉన్నాయని తెలిపారు.గ్రీన్ కో కంపెనీ హైడ్రోజన్ పవర్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టులపై పనిచేస్తున్నారని దేశంలోని 20 రాష్ట్రాలలో వీరు వీటిని ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు..ఈ విధంగా దేశాభివృద్ధికి కృషి చేస్తున్న గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్ కు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు.విలేకరుల సమావేశంలో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి,చిక్బల్లాపూర్ ఎంపీ జి.సుధాకర్ రెడ్డి, గ్రీన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చలమల శెట్టి అనిల్ కుమార్, కర్నూల్ ఆర్డీఓ సందీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల టైలరింగ్ శిక్షణా తరగతుల
## కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**అలమూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మహిళ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం చొప్పెల్ల గ్రామం రైతు భరోసా కేంద్రంలో ఆలమూరు డ్వాక్రా భవనంలో ఏర్పాటు చేసిన మహిళల ఉచిత టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వ మానవాళి రక్షణార్థమై క్రీస్తు సిలువలో
# మృతిచెందెను

**రుద్రవరం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** లేఖనాల నెరవేర్పులో భాగంగా సర్వ మానవాళి రక్షణార్థమై క్రీస్తు సిలువలో మృతి చెందడం జరిగిందని రెవరెండ్. సురేష్ బాబు అన్నారు. శుభ శుక్రవారం సందర్భంగా మండలంలోని పేరూరు, కోటకొండ ,పెద్ద కంబలూరు, చిన్న కంబలూరు ,బీరవోలు ,నరసాపురం, తిమ్మనపల్లి పలు గ్రామాలలో ఉన్న చర్చిలలో క్రైస్తవులు యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల విశిష్టతను పాస్టర్లు బోధించారు. బేస్తవారం అర్ధరాత్రి సమయంలో ప్రభు భోజన ఆరాధన క్రమాన్ని భక్తిశ్రద్ధలతో పాటించి శుక్రవారం సంఘస్తులు చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి పాస్టర్లు సురేష్ బాబు, పరకటి జాన్ లు బోధిస్తూ తండ్రి చిత్తానుసారం ఏసుక్రీస్తు ఈ లోకానికి మానవాళి రక్షణార్థమై ఆయన ఎన్నో శ్రమలను భరిస్తూ మన పాపముల నిమిత్తమై ఆయన సిలువ మ్రానుపై వేలాడి తన రక్తాన్ని కార్చి లేఖనాల నెరవేర్పులో భాగంగా ఆయన మృతి చెందడం జరిగిందని బోధించారు. ఉపవాస దీక్షలలో ఉన్న సంఘస్తులకు గంధం శిఖామని ప్రేమ విందును ఏర్పాటు చేశారు.

## కేశవ స్వామి అన్నదాన అభివృద్ధికి భక్తులు విరాళం

**ఆత్రేయపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:**
రాణి శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదానం అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. ముందు పురుషరూపం వెనకాల స్త్రీ రూపం కలిగిన స్వయంభు శ్రీ




జగన్మోహిని కేశవ స్వామికి హైదరాబాద్, చెందిన వడ్లమాని సోమశేఖర్ వేంకట విజయ శారద జగన్మోహిని కేశవ గోపాల స్వామి అన్నదాన పథకానికి రూ.10,116 ఆలయ అధికారులు అందజేశారు. దాతలకు ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామి వారి ఆశీర్వచనం చేయించి, శేష వస్త్రంతో సత్కరించారు.

# దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా**

**విజయవాడ ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా పేర్కొన్నారు.వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంఘం 38 వ వార్షికోత్సవ వేడుకలు భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ టీడీపీ అధికార ప్రతినిధి నాగుల్ మీరా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సవాళ్లతో కూడిన ఆర్థిక పరిస్థితులు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజంలోని వృద్ధుల, వికలాంగుల అన్ని వర్గాల సంక్షేమం కోసం సామాజిక భద్రత పెన్షన్లను అధిక మొత్తంలో పెంపు దల చేశారని తెలిపారు. వారు గౌరవప్రదమైన జీవితాన్ని పొందేందుకు దివ్యాంగుల పింఛన్ రూ 6 వేలకు పూర్తిస్థాయిలో వైకల్యానికి గురైన వారికి నెలకు రూ 15000 కిడ్నీ తల సేమియా వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ 10,000 పింఛన్ కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. దివ్యాంగుల న్యాయపరమైన కోరికలను విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని ) ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, గద్దే రామ్మోహన్ రావు, బొండా ఉమా మహేశ్వరరావు మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు



నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వికలాంగులకు ప్రత్యేకంగా ఇళ్లను నిర్మించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 4% శాతం రిజర్వేషన్లను అందించాలని ఉచిత విద్యుత్తు, పన్నులను దివ్యాంగులకు మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. దివ్యాంగులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయండివీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మల్లెల లక్ష్మీనారాయణ మల్లెల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పేద దివ్యాంగులకు ప్రత్యేకంగా ఇళ్ళను నిర్మించి ఇవ్వాలన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టాన్ని కూటమి ప్రభుత్వం పటిష్టంగా అమలు చేయాలన్నారు. .నిరుపేద దివ్యాంగులకు జీవనోపాధి కోసం రోడ్డు పక్కన ఖాళీ స్థలాల్లో బడ్డీ కోట్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యాచారానికి గురైన దివ్యాంగ మహిళలకు రూ 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని కోరారు. సకలాంగులతో సమానంగా వికలాంగులను చూడాలన్నారు. వారు ఆత్మగౌరవంతో బతకడానికి మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు హయాంలోనే ఆసరా పెన్షన్లను ప్రారంభించారని కార్పొరేషన్ కూడా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు .సామాజిక భద్రతా పెన్షన్లను, వికలాంగుల పెన్షన్లను పెద్ద మొత్తంలో అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి సహాయ సహకారాలు అందిస్తూ నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో వీర వసంత దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, సెక్రటరీ నూర్ అహ్మద్, ఉమ్మడి కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల దివ్యాంగులు పాల్గొన్నారు.


## టిడిపి నేతను పరామర్శించిన చిరంజీవి రెడ్డి

**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండలంలోని ఓగూరు వాండ్లపల్లి గ్రామానికి చెందిన టిడిపి నేత యారవ మోహన్ రెడ్డి తల్లి యారవ వెంకటసుబ్బమ్మ అంత్యక్రియల్లో



మాజీ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు. వెంకట సుబ్బమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. టిడిపి నేత యారవ మోహన్ రెడ్డిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రావులపాలెం బేతెస్థా ప్రార్ధన మందిరంలో గుడ్ ఫ్రైడే
**పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి**




**రావులపాలెం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** గుడ్ ఫ్రైడే రోజున అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి రావులపాలెం బేతెస్థా ప్రార్థన మందిరంలోని కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చేసిన గొప్ప త్యాగాన్ని స్మరించుకున్నారు. త్యాగం, క్షమ, ప్రేమ అనే విలువలను మన జీవితం లో అమలుపరచుకుందాం ,సమాజ సేవలో కృషి చేస్తూప్రతీ ఒక్కరికి శాంతి మరియు నమ్మకాన్ని పంచే మార్గంలో ముందుకు సాగుదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి , కర్రి గోవింద కృష్ణారెడ్డి , సత్తిరెడ్డి , రామారెడ్డి గ , కొవ్వూరి సుధాకర్ రెడ్డి , తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండల పరిధిలో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.పాప పరిహార్థ బలిగా తన్ను తాను అర్పించుకున్న యేసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో తలచుకుంటూ గ్రామ పుర వీధులలో శిలువ యాత్రలు చేపట్టారు.ఈ సందర్భంగా చర్చీలలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పలుచోట్ల యేసుక్రీస్తును శిలువ వేసే ఘట్టాలను గ్రామంలోని పుర వీధులలో శిలువ యాత్ర చేపట్టి నాటక రూపంలో ప్రదర్శించారు.లోక రక్షణ కొరకు మరణించిన క్రీస్తు త్యాగాన్ని తలచుకుంటు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు చేశారు.అనంతరం ఫాధర్ లు తమ సందేశాన్ని అందించారు.ఈస్టర్ పర్వదినం గురించి వివరించారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు జన్మదిన వేడుకలు
# ఘనంగా నిర్వహించాలి

**నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ ఆదివారం మన అందరి అభిమాన




నాయకుడు టిడిపి అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా జగ్గంపేటలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని అన్నారు. ముఖ్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ తరఫున రాజమండ్రిలో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ బ్లడ్ బ్యాంకుకు మన నియోజకవర్గంలోని యువత అంతా వచ్చి రక్తం దానం చేసి మన అభిమానాన్ని చాటుకుందామని రక్తదానం వల్ల మరొకరికి ప్రాణదానం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, సమన్వయ కమిటీ సభ్యులు, వీరం రెడ్డి కాశీబాబు, కందుల చిట్టిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, ఉంగరాల రాము, పైడిపాల సూరిబాబు, నీలం శ్రీను, దేవరపల్లి మూర్తి, పాలకుర్తి ఆదినారాయణ, రేఖ బుల్లి రాజు, పాఠంశెట్టి రవి, గుడాల రాంబాబు, భూపతిపాలెం చైర్మన్ గల్లా రాము, గుండా శివప్రసాద్, గునిపే భరత్, అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## వేంపల్లి దవాఖానా లో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయండి

**భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్**

**వేంపల్లి ఏప్రిల్ 18 సూర్య న్యూస్** ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో కిడ్నీ డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ అన్నారు ఈ మేరకు విజయవాడలో వైద్య,విద్యా ఆరోగ్యశాఖ మంత్రి సత్యాకుమార్ ను బీజేపీ జిల్లా కార్యదర్శి హరినారాయణ తో కలసి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయిన



ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరడం జరిగిందని చెప్పారు. డ్రైనేజి సమస్య, శానటరీ పనులు, హాస్పిటల్ పవర్ సమస్య, ఈ ఎన్ టి,కి సంబందించిన పరికరాలు, బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్, కొత్త పోస్టుమార్టం రూమ్, ఆక్సిజన్ స్టోరేజ్ తో పాటు ఆపరేటర్ ఉద్యోగులను నియమించాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలో నే ఆసుపత్రి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పినట్లు తెలిపారు.

## ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన...
# రెన్యూవబుల్ ఎనర్జీ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు గ్రీన్ కో ప్రాజెక్ట్

**కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ & పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ, & రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి**







**కర్నూలు ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** ప్రపంచస్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అని కేంద్ర కన్స్యూమర్స్ అఫైర్స్, ఫుడ్ %ఘ%పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్, న్యూ,%ఘ% రెన్యువబుల్ ఎనర్జీ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.శుక్రవారం ఓర్వకల్లు మండలం గని సమీపంలో ఉన్న సోలార్ పార్క్, గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్, విండ్ పవర్ ప్రాజెక్ట్ లను హెలికాప్టర్ ద్వారా మంత్రి పరిశీలించిన అనంతరం అప్పర్ ఇన్ టేక్ పాయింట్ రిజర్వాయర్ నుండి నీటిని పైపు ల ద్వారా టర్బైన్ ల వరకు సరఫరా చేసే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి గ్రీన్‌కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్ట్ యొక్క వేగవంతమైన పురోగతిని ప్రశంసించారు.ప్రపంచంలోనే మొట్టమొదటి మరియు అతిపెద్ద రకమైన ప్రాజెక్ట్ గ్రీన్ కో ఇంటిగ్రేటెడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ మన దేశంలో ఉండడం గర్వకారణం అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దార్శనిక నాయకత్వంలో భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ సామర్థ్యానికి ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అన్నారు.. ఈ మార్గదర్శక ప్రయత్నాన్ని సాధ్యం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను అన్నారు. గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్ మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, ఈ ప్రాంతంలో ఆర్థిక వృద్ధిని పెంచుతుందని, అనుబంధ పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని అదే విధంగా ఉపాధి అవకాశాల ను సృష్టిస్తుందని తెలిపారు.. స్వచ్ఛమైన ఇంధన ఉత్పత్తి, నిల్వ మరియు డిమాండ్‌పై సరఫరా కోసం రూపొందించబడిన ఈ ప్రాజెక్ట్ భారతదేశ ఇంధన భద్రతను పెంచడంలో మరియు పర్యావరణ అనుకూల వనరులకు పరివర్తనను వేగవంతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు.కార్యక్రమంలో గ్రీన్ కో సంస్థ ఎండి చలమలశెట్టి అనిల్ కుమార్, కర్నూలు బిజెపి జిల్లా ఇన్చార్జి అంకాల రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ కాశీ జగద్గురువుల ఇష్టదైవ
# లింగ పూజా కార్యక్రమం

**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో కాశీ జగద్గురువుల కాశీ మఠం వారణాశీ పీఠాధిపతులు మల్లికార్జున శివాచార్య మహా స్వాముల రెండు రోజులపాటు జరిగిన ఆధ్యాత్మిక కార్యక్రమంలో భాగంగా అడ్డ పల్లకి మహోత్సవం, శుక్రవారం శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ ఆవరణ నందు వేలాది మంది భక్తుల జన సందోహం మధ్య నిర్వహించిన స్వామివారి సంగీత సమేత ఇష్టదైవ లింగ పూజా కార్యక్రమం వైభవం గా ముగిసింది. ఇష్ట లింగ పూజ కార్యక్రమాన్ని తిలకించడానికి భారీగా భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ సమాజంలో ప్రతి ఒక్కరూ దైవచింతనను అలవర్చుకోవాలని, భక్తులు ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొని భక్తి సందేశాన్ని చాటి చెప్పాలన్నారు. సిద్ధేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో జరుగుతున్న శ్రీకల్బుర్గి శరణ బసవేశ్వర 10 దవ వార్షికోత్సవ పురాణ ప్రవచన కార్యక్రమంలో భాగంగా శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ వేదికగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. భారతదేశంలో వీర శైవుల జగద్గురు 5 పీఠాధిపతులను హొళగుంద గ్రామానికి రప్పించి పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించిన స్థలంగా సిద్దేశ్వర స్వామి ఆలయం చరిత్రలో మిగిలి ఉందని అన్నారు. ఉజ్జయిని సిద్ధ లింగ శివాచార్యుల తపస్సు చేసిన నేల హొళగుంద గ్రామము అని అన్నారు. 5 పీఠాధిపతులలో ఆంధ్ర రాష్ట్రంలోనే 3 పీఠాధిపతులు ఉండడం సామాన్య విషయం కాదని అన్నారు. ఇష్ట లింగ పూజ కార్యక్రమానికి జే హొసల్లి పీఠాధిపతులు అజాత శంభులింగ శివాచార్యులు,పాల్తూరు చెన్నవీర శివాచార్యులు, రౌడకుంద శివయోగి శివాచార్యులు, ఎమ్మిగనూరు పీఠాధిపతులు, తదితరులు పాల్గొని స్వామి వారి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ కార్యక్రమంలో హొళగుంద వీరశైవ సంఘం నాయకులు, శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు, మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.





## గత నాలుగు రోజుల నుంచి నీటి సరఫరా లేక అల్లాడుతున్న
# కొత్త ఒంగోలు గ్రామ ప్రజలు

**కొడవలూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండలం లో పాత వంగల్లు పంచాయతీ వడ్డీ పాలెం గ్రామంతాగునీటి సమస్యపై స్పందించని అధికారులు. గత రెండు రోజులుగా దాహార్తి కష్టాలు అనుభవిస్తున్న గ్రామస్తులు వివరాల్లోకి వెళితే గ్రామంలోని 150 కుటుంబాలకు సంబంధించి త్రాగునీరు సరఫరాకు సంబంధించి రెండు మోటార్లు మాత్రమే ఉన్నాయి, ఈ రెండు మోటార్లు గత నాలుగు రోజుల క్రితమే ఒకేసారి కాలిపోయాయి అప్పటి నుండి గ్రామస్తులు పక్క గ్రామానికి వెళ్లి బిందెలతో నీళ్లు తెచ్చుకుని జీవనం గడుపుతున్నారు అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు, పంచాయతీ వారు గానీ, ప్రభుత్వ అధికారులు కానీ మా సమస్యలను పట్టించుకోని మా దాహార్తిని తీర్చగలరని, అధికారులకు ఇంత నిర్లక్ష్యం పనికిరాదని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై గ్రామ ప్రజలు మీడియాను ఆశ్రయించి తమకు న్యాయం చేకూర్చేలా నీరైన సహాయం చేయాలని దీనిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వాపోతున్నారు.






## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి



**యాడికి ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పేరం నాగలింగేశ్వర రెడ్డి కుమారుడు పేరం లోకనాథ్ రెడ్డి వెడ్స్ జయంతి వివాహ కార్యక్రమం చింతలాయపల్లి శ్రీ లక్ష్మి కొత్త వెంకటరమణ స్వామి ఆలయం నందు జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు. నరసింహ చౌదరి, సుధాకర్ రెడ్డి, పెద్దయ్య, గంగాధర్, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా అగాపే మందిరంలో వేడుకలు

**యాడికి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలం లోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ప్రార్థన మందిరంలో గుడ్ ఫ్రైడే ను ఎంతో ఘనంగా



నిర్వహించారు. ఎంతోమంది భక్తులు ప్రార్థనలకు హాజరయ్యారు. 2025 సంవత్సరాల కిందట ఏసుక్రీస్తు ప్రభువులవారు మానవ పాప పరిహారార్థమై సిలువ మరణం పొంది మానవులకి పాప విమోచన కలిగించారు. అదేవిధంగా ఆయన శాంతమూర్తి, త్యాగశీలి, కరుణామూర్తి అని ప్రపంచమంతటా గుడ్ ఫ్రైడేనీ అనగా శుభశుక్రవారమని ఎంతో ఘనంగా జరుపుకుంటారనీ ఏసుక్రీస్తు గొప్పతనాన్ని చాటించారు. బత్తల ప్రసాద్ చక్కటి బోధను బోధించి, వచ్చినవంటి భక్తులకు ప్రత్యేకమైన ప్రార్థనలు చేసి, ఎంతో వైభవముగా గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.

# పేదల పోరాటం కోసమే సిపిఐ

## పట్టణం మండలాల నూతన కమిటీలను ఎన్నిక

**రాయదుర్గం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** సిపిఐ జెండా ఆవిష్కరించి సభ అధ్యక్షులుగా సిపిఐ రాయదుర్గం తాలూకా కార్యదర్శి ఎం నాగార్జున అధ్యక్షతన నిర్వహించడం జరిగింది సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప రాయదుర్గం పట్టణం వినాయక సర్కిల్ మీదుగా శాంతినగర్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం షాదీ మహల్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకి నిరంతరం ఉద్యమాలతో ప్రభుత్వాలపైన ఉవెత్తున్న పోరాటాలు నిర్వహిస్తూ ప్రజా శ్రేయస్సు సిపిఐ బాటగా అనునిత్యం పేద బడుగు బలహీన అట్టడుగు వర్గాల హక్కుల కోసం ఉద్యమిస్తూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఘనత కేవలం సిపిఐ పార్టీకి చెందుతుంది విద్యార్థి యువజన సమస్యలు అయితేనేమి రైతులు కూలీలు కార్మికులు సమస్యలపై నిరంతరం ప్రశ్నిస్తూ కొనసాగడం జరుగుతుంది మహిళల పట్ల జరుగుతున్న అత్యాచారాల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉద్యమాలు రూపొందించడం జరుగుతుంది కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగతను పెంచి పోషిస్తున్నది నిరుద్యోగ తీవ్రతను తగ్గించాలని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని దేశవ్యాప్తంగా ఆందోళనలో చేపట్టడం జరిగింది నూతన విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాలకు ఎప్పటికప్పుడే పోరాటాల ద్వారా తెలియజేయడం జరిగింది ఇలా ప్రతి సమస్యలోనూ సిపిఐ పార్టీ విద్యార్థి యువజన సంఘాలు మహిళా సంఘాలు కార్మిక కూలీ రైతు సంఘాలు ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూ సొంత ప్రయోజనాల కన్నా ప్రజల ప్రయోజనాలే మిన్నగా భావించి సిపిఐ పార్టీ నాయకులు ముందుకు వెళ్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి ఇలాంటి తరుణంలో వక్ఫ్ బోర్డు మైనార్టీ సమస్యలు తీర్చడంలో ముందుండి పోరాడుతాం ప్రజా వ్యతిరేక విధానాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాల్పడే ఏ పని చేసిన సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తాదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాం అనంతరం ఈ మహాసభల్లో నూతన కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది వాటిలో నూతన రాయదుర్గం పట్టణ కార్యదర్శి రవీంద్ర సహాయ కార్యదర్శి శంకర్ 9 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నికలు చేయడం జరిగింది. గుమ్మగట్ట మండలం కార్యదర్శిగా తిప్పేస్వామి సహాయ కార్యదర్శిగా రామాంజనేయులు 9 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నికల చేయడం జరిగింది. కనేకల్ హిరేహాల్ బొమ్మనహాల్ మండలాల్లో ఆయా కమిటీలను ఎన్నిక చేయడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్షులు హనుమంతు. కోట్రేష్ మొలకమ్మురు తాలూకా కార్యదర్శి జాఫర్. ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజినేయులు. రాయదుర్గం మండల కార్యాలయం దుర్గన్న అనేకల మండల కార్యదర్శి గొస్పిరా హిరేహాల్ మండల కార్యదర్శి హనుమంతు ఏపీ రైతు సంఘం ఉప జిల్లా అధ్యక్షులు సర్మాస్ రాయదుర్గం నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు తిప్పేస్వామి మహిళా సమైక్య అధ్యక్షురాలు అబుదాబి సయ కార్మిక సంఘం అధ్యక్షులు నాగరాజు అన్ని గ్రామాల మండలాల ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## భక్తులతో కిటకిటలాడిన...
# వాడపల్లి వెంకన్న ఆలయం

**స్వామివారిని దర్శించుకుని ఆలయ అన్నదాన అభివృద్ధికి భక్తులు విరాళం**




**ఆత్రేయపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** కోనసీమ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే కృష్ణ జిల్లా, పటమట చెందిన పాలడుగు రామనాధబాబు వారి కుటుంబ సభ్యులు కలిసి 50,116 ఆలయ అభివృద్ధి పనులకు విరాళంగా అందజేశారు. ఇదే విధంగా వాడపల్లి సరిదే యరకయ్య, సూర్యకాంతం. దంపతులు వారి కుటుంబ సభ్యులు కలిసి 30,116 రూపాయలు వకుళమాత అన్నప్రసాద భవన నిర్మాణానికి విరాళంగా అందజేశారు . ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామి వారి చిత్రపటం ఇచ్చి సత్కరించారు.

## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ
# రుణాలకు దరఖాస్తులు



**సీతారామపురం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సీతారామపురం ఎంపీడీవో భాస్కరరావు తెలిపారు. మండలానికి 15 యూనిట్ల రుణాలు మంజూరయ్యాయని ఆయన తెలిపారు. 21 నుండి 50 ఏళ్ల లోపు వయసు కలిగిన అర్హులైన వారు మే 10వ తేదీలోగా వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు

## జగ్గంపేటలో రేషన్ షాపులు
# అక్రమ దందా..!

**పలువురు మహిళలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు విన్నపం**



**జగ్గంపేట ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** జగ్గంపేట టౌన్ లో గల రేషన్ షాపులలో బియ్యం స్టాక్ లేదు అంటూ కేజీకి 13 రూపాయలు ఇస్తాం తీసుకోండి, లేకపోతే వెళ్లిపోండి అంటూ రేషన్ షాపులవారు, రేషన్ ఇచ్చే వాహనదారులు రేషన్ తీసుకునే తెల్ల కార్డుదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలిసి విన్నవించుకున్నారు. వెంటనే ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ జగ్గంపేట ఎమ్మార్వో తో మాట్లాడి రేషన్ షాపులను, రేషన్ ఆటోలను సీజ్ చేయమని ఆదేశించారు. రేషన్ షాపుల్లో స్టాక్ ఎంతుంది. ఎంతమంది తెల్లకార్డుదారులకి రేషన్ ఇచ్చారు. అన్ని వివరాలు తెలుసుకోవాలని ఎక్కడైనా అక్రమాలు జరిగితే వారిని వెంటనే సస్పెండ్ చేయాలని జ్యోతుల నెహ్రూ ఆదేశించారు. ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బియ్యాన్ని బయట అమ్మకూడదని ఎమ్మెల్యే నెహ్రూ మహిళలకు విజ్ఞప్తి చేశారు.

## అహోబిలం ప్రహ్లాదవారసుని
# సేవలో ప్రహల్లాద జోషి

**అహోబిలం ఏప్రిల్ 18 సూర్య న్యూస్** : ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో కేంద్ర ఆహార పౌర సరఫరాల శాఖ మాత్యులు ప్రహ్లాద జోషి అహోబిలంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం అనంతరం ప్రహల్లాద జోషి కి అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మోడీ ప్రభుత్వం అహోబిలం అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ జీవో

**రాయదుర్గం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోను విడుదల చేసిన సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ కోసం తొలి ప్రాణార్పణ చేసినటువంటి తెలబండ్ల రవి మాదిగ స్తూపం దగ్గర ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం స్ పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు ఎన్నో నిర్బంధాలు కష్టాలను ఓర్చుకుని 30 సంవత్సరాలగా ఎదురుచూస్తున్నటువంటి మాదిగల చిరకాల కోరిక తీర్చడంలో మందకృష్ణ మాదిగ పడిన తపన ఆరాటం పోరాటం ఉందని ఇందులో ప్రాణార్పణ చేసినటువంటి అమరవీరు త్యాగాలు ఏనాటికి మరిచిపోలేనిదని జాతి ఎప్పటికీ వారి త్యాగాలను మరవకూడదని ఆయన పిలుపునిచ్చారు ఈరోజు నుంచి మొదలుకొని రాష్ట్ర మొత్తం పది రోజులపాటు ప్రతి గ్రామానికి విజయోస్తు సంబరాలు అంబరాన్ని అంటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ ఎం స్ పి సీనియర్ జాతీయ నాయకులు కే బి.మధు మాదిగ ఎం ఈ ఫ్ సీనియర్ నాయకులు పి కే గంగరాజు మాదిగ మజాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్నాథ్ మాదిగ ఎం ఈ ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై గంగాధర్ మాదిగ తాడిపత్రి నియోజకవర్గం ఇంచార్జ్ శివుడు,ఎంపీ పుల్లయ్య, రాజరత్నం,ఎమ్మార్పీఎస్ నాయకులు శివశంకర్, శివకుమార్, శంకర్, లక్ష్మీనారాయణ, సూరి, వెంకటరమణ, రవీందర్, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## అకాల వర్షంతో...
# వరి రైతులు కుదేలు





**హొళగుంద ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం కురిసిన అకాల వర్షం వరి రైతులను కుదేలుపరిచింది. ఈ సందర్భంగా వరి పండించిన రైతులు మాట్లాడుతూ ఓవైపు మండే ఎండలు మరోవైపు ఈదురుగాలులలతో వడగండ్ల వానలతో జనం ఉక్కరిబిక్కిరవు తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం కురిసిన అకాల వర్షం తో ఓరి పండించిన రైతుల పొలాల్లో వరి పంట నేలరాలి పోయింది. సుమారు వందల ఎకరాల్లో వరి పంట పూర్తిస్థాయిలో దెబ్బతిన్నట్లు రైతులు వాపోతున్నారు. ఓట్లు రాలిపోయి గడ్డి మాత్రమే మిగలడంతో రైతులు లబోదిబోమ్మం టూ రోదిస్తున్నారు. ప్రస్తుతం రైతులను ప్రభుత్వమే ఆదుకొని వారికి నష్టపరిహారాన్ని చెల్లించాలని నష్టపోయిన రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇదిలా ఉండగా మరోపక్క ప్రధాన రహదారిపై అక్కడక్కడ వృక్షాలు కూడా నేల కొరికి రాకపోకలకు నిలిచిపోయాయని బాధిత రైతులను ప్రభుత్వమే ఆదుకొని పరిహారాన్ని చెల్లించాలన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శించుకున్న
# ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి





**ఆళ్లగడ్డ ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** నల్లమల అరణ్యంలో వెలసిన అహోబిలం నవ నరసింహ క్షేత్రాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి సందర్శించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వార్లను దర్శనం చేసుకున్నారు, ఆలయం ప్రధాన అర్చకులు వేణుగోపాలాచార్యులు, అర్చకులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి అమ్మ వార్లకు విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మండపంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ని అర్చకులు వేదాశీర్వాదంతో దీవించి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి చిత్ర పటం, తీర్థ ప్రసాదం అందించి సత్కరించారు. ఈ పూజల్లో కర్నూల్ ఉమ్మడి జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవరాయుడు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి, నంద్యాల ఎంపీ ఆఫీస్ ఇంచార్జి నరహరి విశ్వనాథ్ రెడ్డి, పుల్లయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అహోబిలం మఠంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మీడియా సమావేశం నిర్వహించారు.

## జూలకంటి బ్రహ్మానంద రెడ్డికి జ్ఞాపిక అందజేత




**వెల్దుర్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని గుండ్లపాడు గ్రామానికి చెందిన తెలుగు యువత దొంగరి నాగేశ్వరరావు, సాని పుల్లారావు లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి, జూలకంటి బ్రహ్మానంద రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, దుశ్యాలతో సత్కరించి, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు



**దేవనకొండ ఏప్రిల్ 18 సూర్య న్యూస్** మండల వ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాప పరిహార్ధ బలిగా తన్ను తాను అర్పించుకున్న యేసుక్రీస్తును భక్తిశ్రద్ధలతో తలచుకుంటూ గ్రామ పుర వీధులలో శిలువ యాత్రలు



చేపట్టారు. ఈ సందర్భంగా చర్చీలలో క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఫాధర్ లు ఈస్టర్ పర్వదినం గురించి వివరించారు. యేసుక్రీస్తును శిలువ వేసే ఘట్టాలను గ్రామంలోని పుర వీధులలో శిలువ యాత్ర చేపట్టి నాటక రూపంలో ప్రధర్శించారు. లోక రక్షణ కొరకు మరణించిన క్రీస్తు త్యాగాన్ని తలచుకుంటు భక్తిశ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించారు.

# క్రికెట్ విజేతలకు బహుమతుల అందజేత

**మాచర్ల ఏప్రిల్ 18 సూర్య న్యూస్:** మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదినాన్ని పురష్కరించుకుని స్థానిక %ఖాఖదీ=% గ్రౌండ్ నందు ఏర్పాటు చేసి రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఎమ్మెల్యే జూలకంటి చేతులు మీదిగా శుక్రవారం బహుమతులు ప్రధానం జరిగింది. మొదటి విజేతగా నిలిచిన శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారి క్రికెట్ టీం, అడిగొప్పల వారికి రూ. 50,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే జూలంకటి చేతులు మీదిగా అందుకున్నారు. అలానే రెండో విజేతగా నిలిచిన బీఎస్ఆర్ యూత్, మాచర్ల వారికి రూ. 30,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫి, మూడో విజేతగా దార్క్ నైట్స్, మాచర్ల వారు నిలవగా.. వారికి రూ.20,116 నగదు పురస్కారం తోపాటు ట్రోఫిని ఎమ్మెల్యే అందజేశారు. అలానే ట్రోర్నిలో బీఎస్ఆర్ యూత్ నుంచి మ్యాన్ ఆఫ్ ది సీరియస్ ప్లేయర్ నిలిచిన కృష్ణకు రూ. 3,016 విత్ ట్రోఫి, అడిగొప్పల టీం నుంచి బెస్ట్ బ్యాట్స్ మ్యాన్ గా నలిచిన అశోక్ కు రూ. 2,016, బీఎస్ఆర్ యూత్ నుంచి బెస్ట్ బౌలర్ గా నిలిచిన సైదారావుకు రూ. 2,016 నగదు, విత్ ట్రోఫీలను ఎమ్మెల్యే అందజేశారు. తన జన్మదినాన్ని పురష్కరించుకుని యువతలో క్రీడా స్ఫూర్తిని నింపేందుకు రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నీని విజ



యవంతంగా నిర్వహించి.. నగదు బహుమతులను ప్రకటిం చిన టీడీపీ యూవ నాయకులు గౌతమ్ రెడ్డి, అక్కిరెడ్డి, టీడీపీ నాయకులు దుర్గెంపూడి శశిభూషన్ రెడ్డి, బోయ వెంకటరామిరెడ్డిలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు.

## వెల్దుర్తిలో అంబరాన్ని
# అంటిన సంబరాలు

**మాచర్ల/వెల్దుర్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి జన్మదిన్నాన్ని పురష్కరించుకుని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం రాత్రి పొద్దుపోయిన తరువాత పెద్దఎత్తున తరలి వచ్చిన ప్రజలు, అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు భారీ కేకులను కట్ చేసిఎమ్మెల్యే జూలకంటికి శుభాకాంక్షలు తెలిపారు. భారీ బాణాసంచ పేల్చివేడుకలు చేసుకున్నారు. ముందుగా ఎమ్మెల్యే సతీమణి శోభారాణి, తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డిలు బ్రహ్మారెడ్డితో కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పెద్ద తరలి వచ్చిన అభిమానులకు కేక్ తినిపించి, అభినందనలు తెలిపారు ఎమ్మెల్యే ఈ వేడుకల్లో మాచర్ల నియోజవర్గ స్థాయి కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## భీభత్సం సృష్టించిన భారీ
# గాలి వాన తడిసి ముద్దైన వరి

**కౌతాళం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** మండలం లో గ్రామాలలో భారీ వర్షం కురిసింది నదీచాగి, మేళిగ నూరు, కుంబళనూరు గ్రామాల్లో భారీ వర్షం కురిసింది, వర్షానికి తొడైన భారీ గాలితో వరి పంట కోసి వేసుకున్న రైతుల కళ్ళ ముందే తడిసిపోతున్న ఏమి చేయలేక నిసాహాయకులుగా చూస్తుండి పోయారు, కుప్పలుగా వేసుకున్న వరి పైన తాట్పాలు వేసిన గాలి బీభత్సానికి ఎగిరిపోయాయి, అంతే కాకుండా వరి కోత చేపట్టిన పొలాల్లో వరి పంట దాదాపుగా నేలకొరిగాయి ,చేతికొచ్చిన పంట అమ్ముకునేందుకు సరైన ధరలు దొరకక ఇబ్బంది పడుతున్న రైతులు కొనుగోలుదారులు రాక కోసం రైతులు ఎదురు చూస్తున్నారు, ఏది ఏమైనా అనుకోకుండా వచ్చిన వాన అనుకున్నంత పని చేసి రైతులను భారీ దెబ్బకొట్టిందనీ రైతులు వాపోయారు.




## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని
# భాగస్వాములు చేయండి

**టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మండల స్పెషల్ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలను ఆదేశించారు. శుక్రవారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమ పటిష్ట అమలుపై జిల్లాధికారులు, సంబంధిత మండల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములు



చేయడంతో పాటు మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు అందరినీ ఆహ్వానించి పాల్గొనేలా చూడాలని ఎంపీడీవోలు తాహిల్దరులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శులు సైతం స్వచ్ఛంద స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారని... ఈ మేరకు జిల్లాలో అందరినీ భాగస్వాములు చేసి స్వచ్ఛ అమలుపై ఆర్టీవోలు, డిఎల్డిఓలు, డిఎల్పిఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీఓలు, ఈఓఆర్డీలు, మున్సిపల్ కమిషనర్లు, సిడిపివోలు, మండల మెడికల్ ఆఫీసర్స్, ఆయా శాఖల జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారిశుద్ధ కార్యక్రమాల్లో ముమ్మరంగా పాల్గొనేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మాసం లో "ఎలక్ట్రానిక్ వ్యర్థాల రీసైక్లింగ్"(ఈ వేస్ట్ రీసైక్లింగ్) అంశంతో పారిశుద్ధ కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం సూచించిందని ఈ మేరకు అన్ని కార్యాలయాల్లో పాడైపోయిన కీబోర్డు, మౌస్, మానిటర్స్, సిపియు, యుపిఎస్, స్టెబిలైజర్ ఇతర కంప్యూటర్ పరికరాల జాబితాను తయారుచేసి ఆర్ఆర్ఆర్ (రెడ్యూస్, రీసైకిల్, రీయూస్) సెంటర్లకు తరలించి సంబంధిత జాబితాపై రసీదు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పనికిరాని పరికరాలకు సంబంధిత ఏజెన్సీ వారు వెలకట్టి నగదు మొత్తాన్ని అందజేస్తారన్నారు. స్పెషల్ అధికారులందరూ సంబంధిత మండలాల్లో చురుకుగా పాల్గొని స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందర్నీ భాగస్వాములు చేసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వేస్ట్ ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో ఉంటుందని, వాటి పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లా అంతట పరిశుభ్రత కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## కొత్తపేట లో భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే



**కొవ్వూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** కొవ్వూరు లో ఉన్న కొత్తపేటలోని శుక్రవారం నాడు గుడ్ ఫ్రైడే ఆరాధనను క్రైస్తవ విశ్వాసులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ సందర్భంగా ఈ గుడ్ ఫ్రైడ్ నాడు ఏసుక్రీస్తు ప్రభువు వారు సకల పాప పరిహారార్ధమై సిలువ యాగం మై పొందిన రోజును జ్ఞాపకం చేసుకుంటూ కొత్తపేటలో ఉన్న పినిపే వారి పేటలో ఉన్న కొత్తపేట ప్రవచన దేవుని సంఘం ఎదుట ఉన్న ఎరుషలేము చర్చ్ బిషప్ జి అబ్దెన్కో ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం శాంతి ర్యాలీని నిర్వహించి పాత బస్టాండ్ లో సెంటర్ లో ప్రార్ధనలను నిర్వహించారు.

# అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కృషి

**గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను 6 నెలల్లో పూర్తిచేస్తాం..కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి**





**కర్నూలు /నంద్యాల/అహోబిలం ఏప్రిల్ 18సూర్య న్యూస్ :** అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి అన్నారు. శుక్రవారం కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి అహోబిలం లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, గ్రీన్ కో సంస్థ ప్రతినిధులు మంత్రి వెంట పాల్గొన్నారు. తొలుత ఆలయం వద్దకు చేరుకున్న కేంద్రమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆయనచే విశేష పూజలను చేయించారు. అనంతరం స్వామి వారి చిత్రపటాలను అందజేసి శేష వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర ఆహార పౌర సరఫరాలు, శుద్ధ ఇందన శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ అహోబిల శ్రీలక్ష్మి నరసింహ స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని అహోబిలంలో స్వామివారిని దర్శించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. అహోబిల లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కర్నూలు జిల్లాలో గల ఓర్వకల్ వద్ద గల సోలార్ ప్లాంట్ లో అత్యధిక విద్యుత్ ఉత్పాదనకు ముమ్మరంగా పనులు చేయడం జరుగు తోందని కేంద్రమంత్రి ప్రహ్లాదు జోషి తెలిపారు. ఓర్వకల్ మండలం పిన్నాపురం గ్రీన్ కో ఎనర్జీ ప్రాజెక్టు నిర్మాణం పనులను రానున్న 6 నెలల్లో పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని అన్నారు. సోలార్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులో జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని త్వరలోనే పనులను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మంత్రి జోషి హామీ ఇచ్చారు. దేశాభివృద్ధి కోసం నిత్యం శ్రమించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సహకారంతో సోలార్ ప్లాంట్ లో 1700 మెగావాట్ల విద్యుత్తు ఉత్పాదనకు ముమ్మారంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. కేంద్ర మంత్రి పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పర్యవేక్షణలో ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ధర్మవరం అభివృద్ధి కోసం...

# అంకితభావంతో పనిచేస్తున్నాం


**ప్రజారోగ్యానికే తొలి ప్రాధాన్యత**

**కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు**

**రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

**ధర్మారం ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్నామని , ప్రజాసమస్యలపై తక్షణమే స్పందిస్తూ పరిష్కరింపజేస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రిగారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పేదలు, మధ్య తరగతి ప్రజలు అనారోగ్యం బారిన పడినప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు మేము గమనిస్తున్నాం. ముఖ్యమంత్రి సహాయ నిధి (%జవీ=ఖీ%) ద్వారా ఇప్పటివరకు రూ. 1.95 కోట్లకు పైగా, తాజాగా మరో రూ. 42 లక్షలు కలిపి మొత్తం రూ. 2.37 కోట్లు ప్రజలకు అందించటం జరిగింది. ఇది గత 10 నెలల్లో అభివృద్ధి పథంలో సాధించిన మైలురాయి. పేదలకు ఉచితంగా, నాణ్యమైన వైద్యం అందించేందుకు %చీ=% వైద్య సేవ ద్వారా ముందస్తుగా ఆసుపత్రుల్లో చికిత్స పొందేలా ప్రోత్సహించడమే మా లక్ష్యం. అలాగే, %హావ్వతీ శీట జతీవసత్ (గూజ%) ద్వారా కూడా నిధుల మంజూరును వేగవంతం చేస్తున్నాం. మా సేవలో, మతం, కులం, రాజకీయ పార్టీలకు సంబంధం లేదు. ప్రజల అవసరాలే మాకు ప్రాముఖ్యం. పేదలు ఎవరికైనా ఆరోగ్య సమస్యలు ఉంటే, తక్షణమే మా కార్యాలయాన్ని సంప్రదించగలరు. రెవెన్యూ సమస్యల విషయంలో రాష్ట్ర స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి. భూముల పేరు మార్పులు, వెబ్‌ల్యాండ్ సమస్యలు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఉన్నాం. పరిష్కారానికి సమయం పట్టవచ్చు, తమ దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరిస్తాం. విద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. 28 మంది మెరిట్ విద్యార్థులకు ఉచితంగా సివిల్స్ శిక్షణ, జాబ్ మేళాల్లో 5000 మందికి పైగా అప్లికేషన్లు, ఒక్కరోజులో 1800 మంది ఉద్యోగాల భద్రత.





**మౌలిక సదుపాయాల కల్పనలో కూడా :** 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తయి త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నాం. 10 పడకల డయాలసిస్ సెంటర్ ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 4 ఎకరాల్లో ఎలక్ట్రిక్ మహాప్రస్థానం నిర్మాణం ప్రారంభం. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, షెడ్లు, బీసీ రుణాల అమలు. %ూవీ% కిసాన్ ద్వారా రైతులకు సోలార్ విద్యుత్, సాగునీటి పథకాలు. ఎక్స్టెండెడ్ మున్సిపల్ ఏరియాల్లో రోడ్లు, లైట్లు, తదితర అవసరాలపై ప్రత్యేక దృష్టి. ఫైనాన్షియల్ స్థిరత్వం ఏర్పడుతున్నందున, గత 20%-%30 ఏళ్లుగా చెల్లించని పరిహారాలను కూడా త్వరలో చెల్లించే ప్రక్రియ వేగవంతం చేస్తున్నాం. ఈ కార్యాచరణలో మీడియా మిత్రుల సహకారం ఎంతో అవసరం. మీడియా ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయడం వల్లే, అర్హతలున్నవారు, అవసరమైన వాటిని సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్, మార్కెట్ యార్డ్ చైర్మన్ అంబటి అరుణశ్రీ, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేస్, అంబటి సతీష్, కంచం లీలావతి, గిర్రాజ్ నగేష్, శ్యామ్ రావు, ఎర్రజోడు లోకేష్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, వీర నారప్ప, చిగిచెర్ల ఓబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చేత గిన్నిస్ రికార్డు పత్రాన్ని


# అందుకొన్న విద్యార్థులు

**పుట్టపర్తి ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** శ్రీ లలిత కళానికేతన్ గురువు బాపూ బాలాజీ శిష్య బృందం గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నమోదు చేసుకున్నారు. హైదరాబాదులో 2023లో భారత్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన నృత్య ప్రదర్శనలలో పాల్గొని పేర్లు నమోదు చేసుకున్న వారికి శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా తన కార్యాలయంలో విద్యార్థులకు గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్ పత్రాలను అందజేశారు. ఈ పత్రాలను 12 మంది విద్యార్థులకు మంత్రి చేతులు మీదుగా అందుకున్నారు. వారిలో ముఖ్యంగా గోరంట్ల ఉదయ్ కిరణ్ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న మైలారం వేద ప్రజ్ఞ, గోరంట్ల కు చెందిన తనూ లత ,ఉమా ప్రియ, ధర్మవరానికి చెందిన రామ లాలిత్య,హసిత, లీలా మాధు రీ, వైష్ణవి, ఆదిత్రి, ఉదయశ్రీ, సహస్ర ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు శాలువాతో సత్కరించి, మెడల్ ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యతోపాటు కళా రంగంలో కూడా ప్రతిభ సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. అనంతరం కార్యాలయంలోనే విద్యార్థుల నృత్య ప్రదర్శనను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నృత్య గురువు బాపు బాలాజీని మంత్రి ఘనంగా సత్కరించారు.

# పేదల అభివృద్ధి టిడిపి దేయం

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తి వెంకట రాముడు**

**ఆలూరు ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** పేదల అభివృద్ధి టిడిపి ధ్యేయమని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తి వెంకట రాముడు, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు సురేష్ చౌదరి వెంకటస్వామిలు అన్నారు. గురువారం మండల పరిధిలోని అమీనాబాద్ లో దాసరి మోహన్, పద్మావతి వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల అభివృద్ధి కోసం బీసీ, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు అందించడంతోపాటు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మురికి కాలువలు ఏర్పాటు చేశారన్నారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు. అంతేకాకుండా పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి 5 లక్షలు ఇన్సూరెన్స్ కూడా చేశారన్నారు. భవిష్యత్తులో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూడా తప్పకుండా నెరవేరుస్తారు అన్నారు. వైసిపి పార్టీ ని ప్రజలు నమ్మరని భవిష్యత్తులో రాష్ట్రంలో కూటం ప్రభుత్వమే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దాసరి పద్మావతి, గోవిందప్ప, హేమ సుందర్, రామకృష్ణ, మధుబాబు, రామచంద్ర, కొమ్మ వెంకటేష్, తిరుమల తేజ తదితరులు పాల్గొన్నారు



## డైనమిక్ సీఎం చంద్రబాబు పాలనా స్ఫూర్తితో సత్యసాయి జిల్లాలోనూ...

# అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నాము

**జిడిపిలో కోనసీమ జిల్లాను దాటి సత్య సాయి జిల్లా ముందుండటం కూటమి ప్రభుత్వ కృషికి నిదర్శనం...రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్**

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు ...రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**కూటమి ప్రభుత్వ హయాంలో మడకశిర నందు అతిపెద్ద సోలార్ పార్క్, డిఫెన్స్ పరిశ్రమ రాబోతున్నాయి...రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్**

**మడకశిర అభివృద్ధికి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు విశేషంగా కృషి చేస్తున్నారన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ**













**మడకశిర, ఏప్రిల్ 18 సూర్య న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టి సారించారని, సోలార్, ఇండస్ట్రియల్ హబ్ గా అభివృద్ధి చేయనున్నారని మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఎస్.సవిత, గొట్టిపాటి రవికుమార్, సత్యకుమార్ యాదవ్ ఓకే చేశారు. తమ అవినీతి బాగోతాలు బట్టబయలవుతున్నాయనే జగన్ డైవర్షన్ రాజకీయాలకు తెరతీశార న్నారు. వైసీపీ హయాంలో



జరిగిన అక్రమాలను బయటకు తీస్తామని, దోషులను కఠినంగా శిక్షిస్తామని మంత్రులు స్పష్టంచేశారు. మడకశిర పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని మంత్రులు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామితో కలిసి మాట్లాడారు. ముందుగా జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో పార్టీ అంతర్గత సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నట్లు తెలిపారు. జగన్ అక్రమాస్తుల కేసులో దాల్మియా ఆస్తులను ఈడీ అటాచ్ చేస్తున్న విషయం తెలుసుకుని, డైవర్షన్ రాజకీయాలకు వైసీపీ నాయకులు తెరతీశారన్నారు. వైసీపీ నాయకులకు హిందూత్వం మీద నమ్మకం లేదన్నారు. టీటీడీలో వైసీపీ నాయకులు టిక్కెట్ల విక్రయాల అక్రమాలను కూడా బయటకు తీస్తామన్నారు. ప్రతి గోవుకు జియో ట్యాగింగ్ చేశామని, గో సంరక్షణ భేషుగ్గా ఉందని అందరూ కితాబునిస్తున్నారన్నారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థల్లో జరిగిన అవినీతిని వెలికితీయనున్నట్లు ఇన్చార్జి మంత్రి అనగాని స్పష్టంచేశారు.

**చంద్రబాబుతోనే ఉమ్మడి అనంతపురం అభివృద్ధి : మంత్రి సవిత..** రాష్ట్ర వ్యాప్తంగా చురుగ్గా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి సవిత తెలిపారు కర్నాటక బోర్డర్ లోఉన్న మడకశిర అభివృద్ధికి ఇటీవల సీఎ చంద్రబాబు వరాలు కురిపించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఉమ్మడి అనంతరం జిల్లా అంటే సీఎం చంద్రబాబుకు ఎంతో ఇష్టమన్నారు. ఈరోజు సాగునీరు, తాగునీరు అందుతున్నాయంటే అందుకు కారణం సీఎంచంద్రబాబునాయుడేనన్నారు. 2019-24లో గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించారని, కియా మోటారు పరిశ్రమను తీసుకొచ్చారని తెలిపారు. హెచ్ఎన్ఎస్ కాలువ కోసం సీఎం చంద్రబాబుతోనూ, లోకేశ్ తోనూ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామి తరుచూ మాట్లాడుతున్నారన్నారు. మడకశిరలోని చివరి ఎకరాకు కూడా సాగు నీరందిస్తామన్నారు. మడకశిరలో సాగవుతున్న ఒక్క పంటను దృష్టిలో పెట్టుకుని, ఒక్క ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపిన విషయాన్నిమంత్రి గుర్తుచేశారు. మరికొన్నిపరిశ్రమలు కూడా తీసుకురాబోతున్నారన్నారు. సత్యసాయి జిల్లాలో అత్యధికంగా అభివృద్ధి జరుగుతున్న నియోజక వర్గం మడకశిర అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు .... మంత్రులు, ఎంపీలను కలిసి నిధులు ఎక్కువగా రాబట్టుకుని, నియోజకవర్గంలో అభివృద్ధికి విశేష కృషిచేస్తూ మడకశిర రూపురేఖలు మార్చుతున్నారని కొనియాడారు. సూర్య ఘర్ కింద సోలార్ నిధులు ఎక్కువగా తీసుకొస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు అని తెలిపారు. మడకశిరలోని ఎంజేపీ స్కూల్ భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయని, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ఈ భవనాన్ని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు.

**రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల సూర్యఘర్ కనెక్షన్లు : మంత్రి గొట్టిపాటి...** రాష్ట్ర విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, మడకశిరలో విద్యుత్ సమస్యను




దృష్టిలోపెట్టుకుని, నియోజక వర్గంలో కొత్తగా మూడు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు నిర్ణయించామన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా చేస్తోందన్నారు. విద్యుత్ సమస్యలను తమ శాఖాధికారులు తక్షణమే స్పందించి, పరిష్కారానికి కృషిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మడకశిరలో సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అధిక ప్రాధాన్యమిస్తున్నామన్నారు. రాష్ట్రంలో సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల కనెక్షన్లు మంజూరు చేసిందన్నారు. దీనిలో భాగంగా ప్రతి నియోజకవర్గంలోనూ సూర్యఘర్ పథకం కింద సోలార్ విద్యుత్ ఉత్పత్తికి పది వేల కనెక్షన్ మంజూరుచేశామన్నారు. లబ్ధిదారులు తమ ఇళ్లపై సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా సొంతంగా విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం కల్పిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు ఉదయం పూట తొమ్మిది గంటల పాటు నాణ్యమైన విద్యుత్ ఇవ్వనున్నామన్నారు. ఇందుకోసం గ్రామాల్లోని విద్యుత్ సబ్ స్టేషన్ల పక్కన సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, ఇందుకోసం టెండర్లు సైతం పిలిచామని మంత్రి తెలిపారు. గడిచిన అయిదేళ్లు సోలార్ ప్లాంట్లు పెట్టేవారిని అప్పటి ప్రభుత్వం తరమేసిందన్నారు. దీనివల్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఏపీ వెనకబడిపోయిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రాకతో సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టిపెట్టారన్నారు. దేశంలోనే రాయలసీమను సోలార్, విండ్ విద్యుత్ ఉత్పత్తికి అనుకూల ప్రాంతంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. మడకశిరతో పాటు సత్యసాయి జిల్లా అభివృద్ధికి తమ శాఖాపరంగా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు.

**మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ : మంత్రి సత్యకుమార్ యాదవ్...** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ, మడకశిర నియోజక వర్గంలో నాలుగు సబ్ స్టేషన్లు ప్రారంభించడంతో పాటు మరో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటుకు భూమి పూజ చేయడం అభినందనీయమన్నారు. చిత్తశుద్ధి కలిగిన నాయకుడు ఎమ్మెల్యేగా ఎన్నికైతే ఎంతటి అభివృద్ధి సాధ్యమవుతుందో... ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును చూస్తే ఇట్టే అర్థమవుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణకు ఎమ్మెస్ రాజు చేసిన పోరాటం అభినందనీయమన్నారు. మందకృష్ణ మాదిగ వలే యావత్తు మాదిగ సమాజం ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలియజేయాల్సిన అవస రం ఉందన్నారు. మడకశిరలో విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణంతో 24 గంటలూ సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా కుటీర పరిశ్రమలతో ఎంతో మేలు కలుగుతుం దన్నారు. సూర్యఘర్ పథకం వల్ల వినియోగదారుడిగా ఉన్న సామాన్యుడు విద్యుత్ ఉత్పత్తిదారుడిగా అవకాశం కలుగుతుందన్నారు. మిగులు విద్యుత్ ను యూనిట్ రూ.2.09 పైసలకు ప్రభుత్వానికి విక్రయించుకునే అవకాశముందన్నారు. మడకశికరలో రూ.7 వేల కోట్లతో సోలార్ పార్క్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ పార్క్ ఏర్పాటుకు ఎక్కువ లీజుతో భూసేకరణ చేయనున్నామన్నారు. దీనివల్ల రైతుల జీవితాల్లో వెలుగురావడంతో పాటు నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాలు లభించనున్నాయ న్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా అభివృద్ధిపై సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందజేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు.

**ప్రజల దృష్టిని మరల్చడానికే గోశాల అంశం...** తమ అవినీతి బాగోతాలు బయటకొస్తున్నాయని గ్రహించిన ప్రజల దృష్టిని మళ్లించడానికి సున్నితమైన టీటీడీ గోశాలను వైసీపీ నాయకులు రాజకీయం చేస్తున్నారని మంత్రి సత్యకుమార్ యాదవ్ మండిపడ్డారు. 2019 ఎన్నికల ముందు వివేకా హత్య కేసులో 3, 4 ఇంచుల గాయాలున్నా గుండెపోటుతో రాజకీయం చేశారన్నారు. కోడికత్తి ఘటన విషయంలోనూ ఇలాగే డ్రామాలు ఆడారన్నారు. తాజాగా వైసీపీ నాయకుల అవినీతి, మద్యం అమ్మకాల్లో మింగేసిన వేల కోట్ల రూపాయలపై సిట్ ముందుకు విచారణకు రావాల్సి వస్తోందన్నారు. అదే సమయంలో తమ ప్రభుత్వం కూడా వైసీపీ నాయకుల అవినీతి బాగోతాన్ని సిట్ ద్వారా బయటకు తీసుకొస్తున్నామన్నారు. అభివృద్ధి మీద, ప్రజా సంక్షేమం వారు మాట్లాడానికి ఏమీలేదన్నారు. అబద్ధపు, అసత్య ప్రచారాలు చేస్తూ, తమ రోత పత్రికలో రోత రాతలు రాస్తూ ప్రజల దృష్టికి మరల్చడానికి గోశాల డ్రామా అని అన్నారు. గత నాలుగు నెలలో వయస్సు మీరడం వల్ల గత నాలుగు నెలలో 44 గోవులు మరణించడడం వాస్తవమేన్నారు. ఆరు నెలలకు వైసీపీ హయాంలో 79 గోవులు మరణించాయని, ఆనాడు తమ కూటమి నాయకులు రాజకీయం చేయని విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. హిందూత్వం మీద, హైంధవ మతం మీద నమ్మకంలేని వారు, అధికారం అడ్డం పెట్టుకుని వందల కోట్లు దోచేసిన వారు, టీటీడీ అమ్మేయాలని ప్రయత్నించిన వారు ఇవాళ గోశాలపై మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ ఏనాడైనా సతీసమేతంగా టీటీడీ బ్రహ్మోత్సవాలకు వెళ్లారా..? అని మంత్రి సత్యకుమార్ యాదవ్ నిలదీశారు. భూమన కరుణాకరరెడ్డి తనయుడు ఎన్నికల్లో దొంగ ఓట్లు వేయడానికి ఫ్యాక్టరీని తయారు చేశాడన్నారు. భూమన తనయుడి ఎన్నికల అక్రమాలుబయటకొస్తున్నాయని, ఈ డ్రామాకు తెరతీశారని మండిపడ్డారు. భవిష్యత్తులో తన తనయుడు అరెస్టు చేస్తే...కూటమి ప్రభుత్వం తమపై కక్షసాధింపు చర్యలు దిగుతోందని చెప్పడానికి భూమన కరుణాకరరెడ్డి కిందా మీద పడుతున్నారన్నారు. ఆవుల మృతిపై ఆయన చిత్తశుద్ధి ఉంటే గోశాల సందర్శనకు ఎందుకు వెళ్లలేదని, ఇంటి దగ్గర ఉండి ఎందుకు ధర్నాలు చేశారని నిలదీశారు. ప్రజలకు సంబంధించిన విషయాలపై ఏనాడైనా పోరాడారా..? అని ప్రశ్నించారు. రక్షణ కల్పిస్తామని ఎస్పీ చెప్పినా కూడా గోశాలకుపోలేదని, ప్రజలు వాళ్ల డ్రామాలు గుర్తించారని అన్నారు. కల్తీ మద్యంలో భాగస్వామ్యులందరూ శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. ఈ సమావేశంలో హిందూపురం పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, సహా పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.